ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH
Grams "BHOOMI"
Phone Editorial—75237
Office Three Lines—73126

Regd. No. H/SD-6

ఉదయం •

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి

నంపుటి : 15 సంచిక 51 • సికిందరాబాద్ 22—11—1974 శుక్రవారం • 4 పేజీలు : 18 పైసలు

ఆంధ్రభూమి చందా రేట్లు

	స్థానిక పేరంటు ద్వారా	పోస్టు ద్వారా	విదేశం ద్వారా
ఒక నెలకు	5-40	6-00	6-60
మూడు నెలకు	16-20	18-00	19-80
అర్ధ సంవత్సరానికి	32-40	36-00	39-60
సంవత్సరానికి	64-80	72-00	79-20

వివరాలకు:— సర్క్యులేషన్ మేనేజర్ "ఆంధ్రభూమి" కే, సత్యనారాయణ రోడ్, సికిందరాబాద్-3 (ఆం. ప్ర)



ప్రకృతి వైపరీత్యాల ప్రభావాన్ని అధిగమించే రీతిలో వ్యవసాయాభివృద్ధి

మార్గాన్వేషణకై శాస్త్రజ్ఞులకు రాష్ట్రపతి ఫక్రుద్దీన్ విజ్ఞప్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 21

అతివృష్టి అనావృష్టివంటి వాటి వలన వైపరీత్యాలకు మన వ్యవసాయరంగం తట్టుకొని నిలబడేలా వ్యవసాయ సైంటిస్టులు తోడ్పడాలని రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ నేడు కోరారు.

రాజేంద్రనగర్‌లో వరిపంట అభివృద్ధి సమన్వయ పథకం వారి భవనాలకు శంకుస్థాపనం చేస్తూ ఏ దేశం కూడా తన ప్రజల ప్రాథమికావసరమైన ఆహారానికి ఇతర దేశాలపై ఆధారపడరాదని వ్యవసాయరంగాన్ని నిర్లక్ష్యం చేయరాదని అభివృద్ధి పంచుకొనాలని ఇటీవలి సంఘటనలు నిరూపించాయని రాష్ట్రపతి పేర్కొన్నారు.

వరి పంట అభివృద్ధికి జరిగే పరిశోధనలకు అత్యంత ప్రాధాన్యాన్ని ఇవ్వాలని మన ఆహారంలో సిలుబిలు శాతం బియ్యమని, వరి ఉత్పత్తిని పెంచడం వల్ల ఆహార కొరతను తీర్చడంతో పాటు రెండు కోట్ల 50 లక్షల రైతుల సంక్షేమాన్ని సాధించిన వారమవుతామని రాష్ట్రపతి అన్నారు. గొప్పమనిషి కొన్ని పంటల విషయంలో మన దేశం కొంత అభివృద్ధిని సాధించి ఉత్పత్తిని పెంచగలిగినా మనం సాధించినది స్వల్పమేనని అంత గొప్పగా చెప్పుకోవలసినది కాదని ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ అభిప్రాయ పడినారు.

ఉత్పత్తిని పెంచవలసిన అవశ్యకతను వివరిస్తూ రాష్ట్రపతి మన దేశంలో వ్యవసాయ భూకమతాలు చాలా వరకు చిన్నవని వాటిపై ఆధారపడే కుటుంబాల సంఖ్య అధికమని వ్యవసాయం అనేది ఉత్పత్తిని పెంచడంతో పాటు దానిపై ఆధారపడే వారికి జీవనంతగా ఉపాధిని కల్పించాలని రాష్ట్రపతి అన్నారు.

జపాన్, తైవాన్ వంటి చిన్న దేశాలలో కూడా హెక్టార్‌కు సాధించే ఫలం సాయం ఐదు టన్నులకు మించి ఉన్నదని మన దేశంలో సగటున హెక్టార్‌కు ఒక టన్ను పంటను మాత్రమే సాధించగలుగుతున్నామని అందువల్ల ఇప్పుడు సేద్యం కింద ఉన్న భూమిలోనే ఉత్పత్తిని పెంచడానికి విస్తృతంగా అవకాశాలున్నాయని కావున ఎకరానికి పంట రాలు బడిని హెచ్చించడానికి కృషి అవసరమని రాష్ట్రపతి అన్నారు.

మన దేశంలో వర్షాలు తక్కువ ఉండటం లేక పీడ పనరులు తగినంతగా లేకపోవడం సమస్య కాదని అభివే నీరుసద్వినియోగించుకొని ఎక్కువ ఉత్పత్తిని సాధించాలని రాష్ట్రపతి సూచించారు.

వివిధ రకాల భూములలో ఉత్పత్తిని హెచ్చించడానికి వీలయిన కొత్త రకం వరి వంగడాలను సైంటిస్టులు రూపొందించుతున్నందుకు రాష్ట్రపతి హర్షాన్ని వ్యక్తం చేశారు. రైతులకు ఆధునిక సేద్య పద్ధతులను నేర్పి వారి వ్యవసాయ విజ్ఞానాన్ని పెంపొందించాలని ఆయన సలహా ఇచ్చారు.

రాష్ట్రపతి కాప్‌లో జరిగిన ప్రపంచ ఆహార మహాసభ నిర్ణయాలను ప్రస్తావించారు.

కేంద్ర వ్యవసాయ ఇరిగేషన్ శాఖల సహాయ మంత్రి షానవాజ్ ఖాన్ తొలుత రాష్ట్రపతికి స్వాగతం చెప్పారు. దేశ వ్యవసాయంలో 1966 వరి పంట పరిశోధనా కేంద్రాలు వనిచేస్తున్నాయనిఇవి 4వేలకు పైగా మేలిరకం వంగడాలను కనుగొన్నాయని ఆయన తెలిపారు.

ప్రజ్ఞానిక వేత్తలు, విస్తరణ కార్యకర్తలు, రైతులసమష్టి కృషితో రానున్న కొద్ది సంవత్సరాలలో దిగుబడి విషయంలో దేశం స్వయం సమృద్ధతను సాధించగలదన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు.

డాక్టర్ ఎస్.వి.ఎస్. శాస్త్రి తన ప్రారంభోపన్యాసంలో సాధించిన ఫలితాలను అమలు జరుపుతున్న కార్యక్రమాన్ని వివరించారు.

తొలుత రాష్ట్రపతి కేంద్ర మంత్రి, ముఖ్యమంత్రితో సహా వరి పరిశోధనా సంస్థ మ్యూజియంను పరిశోధనా శాలలను తిలకించారు.

కటక్‌లోని నియ్యం పరిశోధనా సంస్థ డైరెక్టర్ డాక్టర్ ఎస్. వి. పద్మనాభన్ కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీఅహమద్ గురుతాలంగాణ రాజేంద్రనగర్‌లో వరిపంట అభివృద్ధి సమన్వయ పథకం కార్యాలయ భవనాలకు శంకుస్థాపనం జరిపిన మీదట వ్యవసాయ శాస్త్రజ్ఞులతో ముచ్చటించినప్పటి చిత్రం. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు, కేంద్ర వ్యవసాయశాఖ సహాయమంత్రి శ్రీ షానవాజ్ ఖాన్ కూడా చిత్రంలోఉన్నారు.

మనతో సంబంధాల మెరుగుదలపట్ల చైనా నిరాసక్త వైఖరి

న్యూఢిల్లీ, నవంబర్ 21 (పి.టి.ఐ)

చైనా నుండి సుముఖమైన వైఖరి రాకపోవడంవల్లనే భారత-చైనా సంబంధాలు మెరుగుదల కృషిలో పరిస్థితిలో నెలకొన్నదని విదేశాంగశాఖ ఉపమంత్రి బిపిన్‌పాల్‌దాస్ నేడు లోక్‌సభ ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పారు.

ఈ విషయంలో భారత ప్రభుత్వం తనంతటతానే చొరవ తీసుకొని అనేక చర్యలు గైకొన్నదనీ, అయితే చైనానుండి ఎటువంటి సూచనా వాక్యం రాలేదనీ ఆయన అన్నారు.

ఉభయ దేశాలమధ్య దౌత్య సంబంధాలు ఉన్న దృష్ట్యా ఈ విషయంలో మరో దేశం జోక్యం చేసుకోవలసిన అవసరం లేదని ఆయన చెప్పారు.

నగరంలో నేడు ప్రదర్శనలు

హైదరాబాద్, నవంబర్ 21

హిమాయత్‌నగర్‌లో సాగుతున్న జయప్రకాశ్ నారాయణ్ ఉద్యమానికి మద్దతుగా రేపటి రోజును "చైతన్య దినంగా" జరుపుకోవాలని అఖిల భారత విద్యార్థి పరిషత్ దేశంలోని విద్యార్థులందరికీ విజ్ఞప్తి చేసింది.

బొంబాయిలో నవంబర్ 10న జరిగిన అఖిలభారత ప్రతినిధి సభలో పై విధంగా విజ్ఞప్తిచేస్తూ ఒకతీర్మానం ఆమోదించినట్టు విద్యార్థి పరిషత్ నగరశాఖ ఒక ప్రకటనలో తెలియజేసింది.

నవంబర్ 4న జయప్రకాశ్‌పై పోలీసులు లాఠీచార్జీ జరుపడాన్ని ఖండిస్తూ రేపు ప్రదర్శనలు, సమావేశాలు జరుపాలని నగరశాఖ కళాశాల శాఖలన్నిటికీ ఆదేశించింది.

ఇండియాతో ఇతోధిక సహకారానికి హంగేరీ సంసిద్ధత

న్యూఢిల్లీ, నవంబర్ 21 (పి.టి.ఐ.)

ఉభయ దేశాలమధ్య సహకారాన్ని సర్వతోముఖంగా అభివృద్ధి చేసే విషయమై ప్రధాని ఇందిరాగాంధీతోనూ తదితర భారతీయ నాయకులతోను ఫలప్రదంగా చర్చలు జరపగలనని ఆశిస్తున్నట్టు నేడిక్కడికి వచ్చిన హంగెరియన్ ప్రధాని జెనోఫాక్ ప్రకటించారు.

ఫాక్, ఆయనసతి భారతదేశంలో అరు రోజులపాటు పర్యటనకై నేడిక్కడికి వచ్చారు. ప్రధాని ఇందిరా గాంధీ ఆహ్వానంపై వారు వచ్చారు.

విమానాశ్రయంలో ప్రధాని ఇందిరా గాంధీ ప్రభృతులు వారికి మన స్వాగతం మిచ్చారు.

భౌగోళికంగా ఉభయ దేశాలు ఎంతో దూరంగా ఉన్నా వివిధ సమస్యలపై అభిప్రాయాలలో సాన్నిహిత్యం ఉన్నదనిఫాక్ అన్నారు. ఉభయదేశాల ప్రజలు శాంతినే కోరుకున్నారని, ఈ కృషిలో సమైక్యంగా ఉన్నారని ఆయన అన్నారు.

ప్రధాని ఫాక్ ఆకాంక్ష

న్యూఢిల్లీ, నవంబర్ 21 (పి.టి.ఐ.)

ఉభయ దేశాలమధ్య సహకారాన్ని సర్వతోముఖంగా అభివృద్ధి చేసే విషయమై ప్రధాని ఇందిరాగాంధీతోనూ తదితర భారతీయ నాయకులతోను ఫలప్రదంగా చర్చలు జరపగలనని ఆశిస్తున్నట్టు నేడిక్కడికి వచ్చిన హంగెరియన్ ప్రధాని జెనోఫాక్ ప్రకటించారు.

ఫాక్, ఆయనసతి భారతదేశంలో అరు రోజులపాటు పర్యటనకై నేడిక్కడికి వచ్చారు. ప్రధాని ఇందిరా గాంధీ ఆహ్వానంపై వారు వచ్చారు.

విమానాశ్రయంలో ప్రధాని ఇందిరా

కాశ్మీర్ మంత్రివర్గ విస్తరణ

జమ్మూ, నవంబర్ 21 (పి.టి.ఐ.)

కాశ్మీర్ మంత్రివర్గంలో ఇద్దరు క్యాబినెట్ హోదా మంత్రులను చేర్చి, ముఖ్యమంత్రి మీర్‌కాసిమ్ మంత్రివర్గాన్ని విస్తరించారు. ప్రదేశ్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ షంషుద్దీన్ అహ్మద్‌ఖాన్, మాజీ మంత్రి తగత్ రజారామ్ క్యాబినెట్ మంత్రులుగా నేడు ప్రమాణ స్వీకారంచేశారు.

దీనితో కాసిమ్ మంత్రి వర్గం సంఖ్య 20కి పెరిగినది.

ఇద్దరు సహాయ మంత్రులకు క్యాబినెట్ హోదాఇచ్చారు. ఐదుగురు ఉపమంత్రులకు సహాయ మంత్రులు హోదా ఇచ్చారు. వారుకూడా నేడు ప్రమాణస్వీకారం చేశారు.

సంబంధాలు మెరుగైన పిమ్మటే కాశ్మీర్ సమస్యపై చర్చలు

న్యూఢిల్లీ, నవంబర్ 21 (పిటిఐ)

సంబంధాలు మెరుగుపడుచర్యలు అమలు జరిగిన అనంతరం కాశ్మీర్ సమస్యపై పాకిస్తాన్‌తో చర్చలు జరుపుతామని, విదేశాంగ శాఖ ఉపమంత్రి బిపిన్‌పాల్‌దాస్ నేడు లోక్‌సభలో సూచనప్రాయంగా తెలిపారు.

నిష్పక్షపాతంగా కాశ్మీర్‌సమస్యపై ఇండియాతో చర్చలు జరిపడానికి తాను సిద్ధంగా ఉన్నట్టు భుట్టో చేసిన ప్రకటనపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ ఆయన పై విధంగా చెప్పారు.

కాశ్మీర్ సమస్యపై మన వైఖరిమీద అందరికీ తెలిసినదేనని ఆయనఅన్నారు.

ఎన్నికల వ్యయంబిల్లుకు నిరసనగా లోక్‌సభనుండి ప్రతిపక్షాల వాకౌట్

న్యూఢిల్లీ, నవంబర్ 21 (పిటిఐ)

ఎన్నికల వ్యయంపై ఇటీవల జారీ చేసిన ఆర్డినెన్స్ స్థానే బిల్లు ప్రవేశపెట్టకుండా నిరోధించేందుకు లోక్‌సభలో ప్రతిపక్ష సభ్యులు నేడు గంటకుపైగా తీవ్రయత్నం జరిపారు.

"రాజ్యాంగానికే అపచార"మని తీవ్ర ఆక్షేపణ తెలుపుతూ ప్రతిపక్ష సభ్యులు యావన్మందీ ఆ తరువాత వాకౌట్ చేసారు.

ఈ విషయంపై శాసనంచేసే అధికారంపార్లమెంటుకు లేదనేఅభ్యంతరాన్ని డిప్యూటీ స్పీకర్ స్వేల్ త్రోసిపుచ్చారు.

"ఈ సభకు శాసనం చేసే అధికారం పూర్తిగా ఉన్న"దని ఆయన నిర్ణయం ప్రకటించారు.

ప్రధానిపై తాలలేసిన ఎన్నికల పిటిషన్ అలహాబాద్ హైకోర్టులో ఇంకా పరిశీలనలోఉన్నదనీ, అందువల్లప్రధానిని శాపాడడానికే అబిల్లు ప్రవేశపెట్టడంలోని అంతర్యమనికొంతమంది ప్రతిపక్షసభ్యులు ఆరోపించారు.

అది కేవలం ప్రధానికే కాదనీ,కోర్టుల పరిశీలనలోఉన్న అన్ని పార్టీల అభ్యర్థుల ఎన్నికల పిటిషన్లకు వర్తిస్తుందని న్యాయశాఖ మంత్రి గోఖలే చెప్పారు.

చివరకు, న్యాయశాఖ మంత్రి అబిల్లు ప్రతిపాదించే సమయానికి ప్రతిపక్ష సభ్యుల స్థానాలన్నీ ఖాళీగా ఉన్నాయి.

అదనంగా 6 లక్షల ఎకరాల్లో వరిసాగు : ముఖ్యమంత్రి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 21

రబీపంట ఉత్పత్తిని హెచ్చించడానికై అమలు జరిపే ప్రత్యేక కార్యక్రమం క్రింద రాష్ట్రంలో అదనంగా ఎనిమిది లక్షల ఎకరాలలో వరిసాగు చేస్తారు.

రాజేంద్రనగర్‌లో వరిపంట అభివృద్ధిపై అమలు జరిపే అఖిల భారత సమన్వయ పథకం క్రింద నిర్మించిన భవనాలకు ప్రారంభోత్సవం జరిగినసందర్భంలో ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ఈ సమాచారాన్ని తెలిపారు.

నదీ ప్రవాహాలవల్ల లభించే నీరు, రాష్ట్రంలోని వివిధ రిజర్వాయర్లలోమెరుగుపడిన నీటిపరిస్థితిని జట్ట ప్రత్యేక ఉత్పత్తి కార్యక్రమాలను చేపట్టుతున్నట్టు ముఖ్యమంత్రి చెప్పారు.

కేంద్రం ఈ కార్యక్రమానికై అవసరమైన ఎరువులవంటి ప్రోత్సాహకాలను అందచేయగలదని కేంద్రం సహకారంతో అధికోత్పత్తిని సాధించి దేశానికి ఎక్కువ ఆహారధాన్యాలు అందించగలమన్నవిశ్వాసాన్ని ముఖ్యమంత్రి వ్యక్తం చేశారు.

గతసంవత్సరం ఆంధ్రప్రదేశ్‌లో వర్షాభావం వాగున్నదనీ 8కి లక్షల టన్నుల అదనపు ధాన్యాలను పండించగలిగామనీ, కేంద్రం నిల్వలకు బాగానం చేసిన దానికన్నా ఎక్కువ ధాన్యాన్ని ఇవ్వగలిగామని, కేవలం ఆహార ధాన్యాలేకాక పత్తి వంటి పంటలలో కూడా గమనార్హమైన అభివృద్ధిని ఆంధ్రప్రదేశ్ సాధించిందనీ ముఖ్యమంత్రి వివరించారు.

ఈ సంవత్సరం రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలలో అనావృష్టి పరిస్థితి ఏర్పడినదని కొన్నిచోట్ల అకాలంలో వర్షాలు పడినాయని ఇవి వ్యవసాయ రంగంలో గమనార్హమైన అభివృద్ధిని సాధించగలమని తాము భావిస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు.

వైద్యశాఖ సిబ్బంది నిరాహార దీక్షలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 21

రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ సిబ్బంది సంఘం ప్రతినిధులు ఇక్కడి సచివాలయం ముందు జరుపుతున్న నిరవధిక నిరాహార దీక్షలు నేడు రెండవరోజుకు చేరాయి.

వైద్యశాఖలో అవినీతిని నిర్మూలించాలనీ, డైరెక్టర్ కార్యాలయంలో సమస్యల పరిష్కారం విషయంలో జరుగుతున్న జాప్యాన్ని నివారించాలనీ, రక్షక జీతం పొందుతున్న సిబ్బందిపై వేధింపు చర్యలను మానుకోవాలనీ, అవినీతికి పాల్పడిన అధికారులనుశిక్షించాలన్నకోర్కెలతో సహా తమ సర్వీసు సమస్యలను సత్వరం పరిష్కరించాలని వీరు కోరుతున్నారు.

వాణిజ్య సంబంధాల పునరుద్ధరణపై 26నుండి భారత-పాక్ చర్చలు

న్యూఢిల్లీ, నవంబర్ 21 (పి.టి.ఐ)

భారత-పాక్ దేశాలమధ్య వ్యాపార సంబంధాలను పునరుద్ధరించడానికి రెండు పక్షాల సభ్యులుగల పాక్ ప్రతినిధివర్గం ఈ నెల 26వ తేదీన ఢిల్లీకి రానున్నది.

ఈ ప్రతినిధివర్గానికి పాకిస్తాన్ వాణిజ్య మంత్రి శ్రీ సయ్యద్ అహ్మద్ నాయకత్వం వహిస్తారు.

భారత ప్రతినిధివర్గానికి వాణిజ్యశాఖ కార్యదర్శి శ్రీ పి నాయకత్వం వహిస్తారు.

కోతివిధించిన కర్ఫ్యూ

భోజ్ (గుజరాత్) నవంబర్ 21 (పి. టి. ఐ)

భోజ్‌లోని కొన్ని ప్రాంతాలలో కోతి కర్ఫ్యూ విధించినది. పర్తాపోర్, బేజర్‌పూర్, మహమందపురా ప్రాంతాలలో గతవారం రోజులుగా ఒక కోతి చేస్తున్న ఆగడాలకు తట్టుకోలేక ఆ ప్రాంతం వాసులు తలుపులు వేసుకొని ఇళ్ళల్లోనే ఉంటున్నారు.

దారినపోయే వారిమీద, టాంగాలలోను, రిక్షాలలోను వెళ్ళే వారిమీదపడి, వారిని కరిచి, రిక్షా ఈ కోతి వేధిస్తున్నది. మసీదులలో ప్రార్థనలు చేసుకుంటున్న వారిని కూడా ఈ కోతి వదలిపెట్టలేదు ఈ కోతి కరిచిన, లేక రక్కిన 20 మందికి స్థానిక ఆసుపత్రిలో చికిత్స చేసారు.

ఈ ప్రాంతం ప్రజలు ఈ కోతి వెడద తొంగింపులకు భీతిచెందక నిత్యవిధి చేసుకుంటున్నారు.

సి.ఐ.ఎ. గూఢచారి చర్యలపై లోక్‌సభలో మంత్రిసమాధానానికి సభ్యుల అసంతృప్తి

న్యూఢిల్లీ, నవంబర్ 21 (పిటిఐ)

భారత ఆంతరంగిక వ్యవహారాలపై ప్రత్యక్షంగాకాని పరోక్షంగాకాని ప్రభావాన్ని చేయడానికి అమెరికా ప్రయత్నించదని గత నెల అమెరికా విదేశాంగ మంత్రి హెన్రీ కిసింజర్ భారతదేశంవచ్చినప్పుడు హామీ ఇచ్చాడని నేడు లోక్‌సభలో ప్రభుత్వం చేసిన ప్రకటన కాంగ్రెస్ సభ్యులనుకాని ఎతిపక్ష సభ్యులనుకాని సమాధానం సంతృప్తి పరచలేదు.

సర్వమానవదేశాల సార్వభౌమాధికారాన్ని భగ్నపరచడానికై ప్రపంచవ్యాప్తంగా సి.ఐ.ఏ. కార్యకలాపాలను కొనసాగిస్తున్నదని వాషింగ్టన్‌లో అధికారులు అంగీకరించడంపై భారతదేశం వ్యక్తంచేసిన ఆందోళనపై డాక్టర్ కిసింజర్ ఎట్టి అభిప్రాయాన్ని వ్యక్తంచేశారో స్పష్టంగాచెప్పమని విదేశాంగ వ్యవహారాల ఉపమంత్రి బిపిన్‌పాల్ దాస్‌ను సభ్యులు అడిగారు. కిసింజర్ భారత ప్రభుత్వ నాయకులతో జరిపిన సంప్రదింపులలోను, ఢిల్లీనుండి వెళ్ళేముందు పత్రికా సమావేశంలోను అమెరికా ప్రత్యక్షంగా కాని పరోక్షంగా కాని భారత ఆంతరంగిక వ్యవహారాలపై ఏవిధమైన చేయదలచరంలేదని భారత ఉపఖండంలో అయిదోటీకి పెంచదలచరంలేదని స్పష్టంచేశారని అంతకుమించి తాము చెప్పగలిగేది ఏమీలేదని బిపిన్‌పాల్ దాస్ వివరించారు.

సి.ఐ.ఎ. కార్యకలాపాలపై ప్రశ్న వేసిన మహ్మద్ జమీలుద్దీన్ రహమాన్ కాంగ్రెస్ సభ్యులు భగవత్, ఇకాడ్, ప్రియరంజన్‌దాస్‌మున్షి, వాయలార్‌రవి మంత్రిదాస్ ఇచ్చిన సమాధానంపై తమ అసంతృప్తిని వ్యక్తంచేశారు.

కిసింజర్ భారతదేశానికి వచ్చేముందు వాషింగ్టన్‌లోని భారత రాయబార కార్యాలయంవారు భారతదేశంలో సి.ఐ.ఎ.కార్యకలాపాలగురించి అమెరికా ప్రభుత్వాన్ని అడుగగా భారతదేశంలో సి.ఐ.ఎ. పని చేయడం లేదని తెలిపినదనీ మాత్రం విదేశాంగశాఖ ఉపమంత్రి తెలిపారు. డాక్టర్ కిసింజర్‌తో ప్రభుత్వం జరిపిన చర్చలలో ఏ స్థాయిలో సి.ఐ.ఎ. కార్యకలాపాలగురించి ప్రస్తావనవచ్చింది,ఆయన ఇచ్చిన సమాధానం ఏమిటని ఆర్. ఎస్. పాండే (కాం) అడిగారు

ప్రభుత్వానికి కిసింజర్ ఏమిసమాధానం ఇచ్చారో అదే సమాధానాన్ని పత్రికా సమావేశంలో తెలిపారని దాస్ అన్నారు.

శంకర్‌దయాళ్‌శర్మ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఉన్నప్పుడు భారత దేశంలో సి.ఐ.ఎ. కార్యకలాపాల గురించి ఏమన్నారో హోంమంత్రిగా ఉమాశంకర్ దీక్షిత్ ఉన్నప్పుడు మనదేశంలో సి.ఐ.ఎ కార్యకలాపాలను తగ్గించడానికి ప్రభుత్వం ఎట్టి చర్యలు తీసుకుంటున్నది తెలిపిన విషయాన్ని ఎస్. ఎం. బెనర్జీ (కమ్యూ) ప్రస్తావించారు. రాజకీయకార్యకలాపాలను కొనసాగించే అమెరికా రాయబార కార్యాలయంలోని ఒక ఉద్యోగిని దేశంనుండి వెళ్ళగొట్టడానికి ప్రభుత్వం ఎట్టచర్య తీసుకొనదని ఆయన తెలుసుకోవడం లేదని అన్నారు.

అమెరికా ఎటువంటి భారత ప్రయోజనాలకి ఏమైనా తుట్టుముట్టుతున్నదా? అని వీలుమోడి ప్రశ్నించారు.

పి జి మవలంకర్ వేసిన ప్రశ్నకు విదేశీ వ్యవహారాల ఉపమంత్రి ఇచ్చిన సమాధానంలో ఉభయ దేశాలమధ్య అవగాహన పెరుగడానికి కిసింజర్ రాక తోడ్పడినదని ఉభయదేశాలకు సంబంధించిన అంశాలు, వాంతీయ అంతర్జాతీయ అంశాలపై భారతదేశం అభిప్రాయాలను అమెరికా బాగా అవగాహన చేసుకోగలిగిన దని తెలిపారు.

భారత-అమెరికా సంబంధాలు ఇప్పుడు సాధారణస్థితిలోకి వచ్చాయా? అని మవలంకర్ అడుగగా వస్తూఉన్నాయని మంత్రి అన్నారు.

హిందూ మహాసముద్రంలోకి అమెరికన్ నౌకలు రావడం, సెంటోనౌకా విన్యాసాలు కవ్వింపు చర్యఅని అమెరికా విదేశాంగ మంత్రి రాక సందర్భంగా ఒప్పందం చేసుకొని మున్నాళ్లయినా కాలేదని భారత ప్రభుత్వం అమెరికాకు ఆక్షేపణ తెలిపినదా? అని ఆజాద్ ప్రశ్నించారు.

భారత ప్రభుత్వం ఇది అందోళన కరమైన విషయమని త్వరలో తెలిపినదని ఉపమంత్రి దాస్ అన్నారు.

దిగుమతి లైసెన్సుల వ్యవహారం:

హక్కులకు భంగం వాయిల్లలేదని హోమ్ మంత్రి స్పష్టీకరణ

న్యూఢిల్లీ, నవంబర్ 21 (పి.టి.ఐ)

దిగుమతి లైసెన్సుల వ్యవహారంతో సంబంధం కల పార్లమెంటు సభ్యుడు శ్రీ తులసీదాస్ జాదవ్ ప్రవర్తనను హక్కుల సంఘం పరిశీలనకు సరాసరి నివేదించాలన్న ప్రతిపక్ష సభ్యుల కోర్కెను లోక్‌సభలో హోమ్‌మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి నేడు తోసిపుచ్చారు.

1951 సంవత్సరంనాటి మద్రాస్ కేసు విన్నదైనదనీ, ప్రస్తుత వ్యవహారంలో "అనుచితమైన ప్రవర్తన" ఇతరులకు కూడా ప్రమేయంకల కిమినల్ చర్యలతో మిళితమై ఉన్నదనీ మంత్రి చెప్పారు. అనుచిత ప్రవర్తనకు సంబంధించి చర్య గైకొనే విషయం యోచించే ముందు న్యాయస్థానం తీర్పుకోసం వేచిఉండడం ఉత్తమ సంప్రదాయం కాగలదని ప్రతిపక్ష సభ్యుల అభ్యంతరాల మధ్య మంత్రి చెప్పారు.

ఈ విషయంపై సభలో ఆధిపత్యం తేలిన పక్షటనల ద్వారా హోమ్‌మంత్రి కూడా సభా హక్కులకు భంగం కలిగించలేదని సభా హక్కులకు భంగం కలిగిందనలేదని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

మంత్రి లోగడ వాగ్దానం చేసినవిధంగా సి. బి. ఐ. దర్యాప్తు పూర్తిచేసిన వెంటనే వివరాలను సభవారికి తెలియ చెయ్యలేదనే ప్రతిపక్ష సభ్యుల వాదనను మంత్రి ప్రస్తావించి, దర్యాప్తు పూర్తికాగానే మేజిస్ట్రేటు కోర్టులో చార్జిషీటు దాఖలు చెయ్యాలని చట్టం స్పష్టంగా నిర్దేశిస్తున్నదని పేర్కొన్నారు. సి. బి. ఐ. దర్యాప్తు ఫలితాలను సభవారికి తెలియ పరచడానికి మాజీ హోమ్‌మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్, న్యాయ శాఖ మంత్రి శ్రీ హెచ్. ఆర్. గోఖలే చేసిన వాగ్దానాలు ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైన కిమినల్ చర్యల గురించి చార్జిషీటు దాఖలు చెయ్యడానికి అడ్డురావనీ, న్యాయ స్థానాల పరిశీలనలో ఉన్న విషయాలపై చర్చ జరపడానికి తగిన సమాధానాన్ని తాము ఇవ్వలేమనీ దాస్ అన్నారు.

కాంగ్రెస్ అధ్యక్షులు దేవ్‌కాంత్ బరువా సమాధానం ఇవ్వలేమని దాస్ అన్నారు.

అమెరికా ఎటువంటి భారత ప్రయోజనాలకి ఏమైనా తుట్టుముట్టుతున్నదా? అని వీలుమోడి ప్రశ్నించారు.

పి జి మవలంకర్ వేసిన ప్రశ్నకు విదేశీ వ్యవహారాల ఉపమంత్రి ఇచ్చిన సమాధానంలో ఉభయ దేశాలమధ్య అవగాహన పెరుగడానికి కిసింజర్ రాక తోడ్పడినదని ఉభయదేశాలకు సంబంధించిన అంశాలు, వాంతీయ అంతర్జాతీయ అంశాలపై భారతదేశం అభిప్రాయాలను అమెరికా బాగా అవగాహన చేసుకోగలిగిన దని తెలిపారు.

భారత-అమెరికా సంబంధాలు ఇప్పుడు సాధారణస్థితిలోకి వచ్చాయా? అని మవలంకర్ అడుగగా వస్తూఉన్నాయని మంత్రి అన్నారు.

హిందూ మహాసముద్రంలోకి అమెరికన్ నౌకలు రావడం, సెంటోనౌకా విన్యాసాలు కవ్వింపు చర్యఅని అమెరికా విదేశాంగ మంత్రి రాక సందర్భంగా ఒప్పందం చేసుకొని మున్నాళ్లయినా కాలేదని భారత ప్రభుత్వం అమెరికాకు ఆక్షేపణ తెలిపినదా? అని ఆజాద్ ప్రశ్నించారు.

భారత ప్రభుత్వం ఇది అందోళన కరమైన విషయమని త్వరలో తెలిపినదని ఉపమంత్రి దాస్ అన్నారు.

మేఘాలయ శాసన సభ్యుని ఎన్నిక చెలదని సుప్రీంకోర్టు ధ్రువీకరణ

న్యూఢిల్లీ, నవంబర్ 21 (పిటిఐ)

మేఘాలయ విధాన సభకు కాంగ్రెస్ నియోజక వర్గం నుండి ఎన్నికయిన ఇల్విన్‌సాంగ్మా అవినీతి పద్ధతులలో 1972 జనరల్ ఎన్నికలలో ఎన్నికయినారని అయన ఎన్నిక చెల్లనేరదని గౌహతి హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీం కోర్టు నేడు ధృవీకరించింది.

అధ్యక్షుడు సాదాత్ నివాసానికి సభ్యుల అసంతృప్తి

న్యూఢిల్లీ, నవంబర్ 21 (పిటిఐ)

భారత అంతరంగిక వ్యవహారాలపై ప్రత్యక్షంగాకాని పరోక్షంగాకాని ప్రభావాన్ని చేయడానికి అమెరికా ప్రయత్నించదని గత నెల అమెరికా విదేశాంగ మంత్రి హెన్రీ కిసింజర్ భారతదేశంవచ్చినప్పుడు హామీ ఇచ్చాడని నేడు లోక్‌సభలో ప్రభుత్వం చేసిన ప్రకటన కాంగ్రెస్ సభ్యులనుకాని ఎతిపక్ష సభ్యులనుకాని సమాధానం సంతృప్తి పరచలేదు.

సర్వమానవదేశాల సార్వభౌమాధికారాన్ని భగ్నపరచడానికై ప్రపంచవ్యాప్తంగా సి. ఐ.ఏ. కార్యకలాపాలను కొనసాగిస్తున్నదని వాషింగ్టన్‌లో అధికారులు అంగీకరించడంపై భారతదేశం వ్యక్తంచేసిన ఆందోళనపై డాక్టర్ కిసింజర్ ఎట్టి అభిప్రాయాన్ని వ్యక్తంచేశారో స్పష్టంగాచెప్పమని విదేశాంగ వ్యవహారాల ఉపమంత్రి బిపిన్‌పాల్ దాస్‌ను సభ్యులు అడిగారు. కిసింజర్ భారత ప్రభుత్వ నాయకులతో జరిపిన సంప్రదింపులలోను, ఢిల్లీనుండి వెళ్ళేముందు పత్రికా సమావేశంలోను అమెరికా ప్రత్యక్షంగా కాని పరోక్షంగా కాని భారత ఆంతరంగిక వ్యవహారాలపై ఏవిధమైన చేయదలచరంలేదని భారత ఉపఖండంలో అయిదోటీకి పెంచదలచరంలేదని స్పష్టంచేశారని అంతకుమించి తాము చెప్పగలిగేది ఏమీలేదని బిపిన్‌పాల్ దాస్ వివరించారు.

సి.ఐ.ఎ. కార్యకలాపాలపై ప్రశ్న వేసిన మహ్మద్ జమీలుద్దీన్ రహమాన్ కాంగ్రెస్ సభ్యులు భగవత్, ఇకాడ్, ప్రియరంజన్‌దాస్‌మున్షి, వాయలార్‌రవి మంత్రిదాస్ ఇచ్చిన సమాధానంపై తమ అసంతృప్తిని వ్యక్తంచేశారు.

కిసింజర్ భారతదేశానికి వచ్చేముందు వాషింగ్టన్‌లోని భారత రాయబార కార్యాలయంవారు భారతదేశంలో సి.ఐ.ఎ.కార్యకలాపాలగురించి అమెరికా ప్రభుత్వాన్ని అడుగగా భారతదేశంలో సి.ఐ.ఎ. పని చేయడం లేదని తెలిపినదనీ మాత్రం విదేశాంగశాఖ ఉపమంత్రి తెలిపారు. డాక్టర్ కిసింజర్‌తో ప్రభుత్వం జరిపిన చర్చలలో ఏ స్థాయిలో సి.ఐ.ఎ. కార్యకలాపాలగురించి ప్రస్తావనవచ్చింది,ఆయన ఇచ్చిన సమాధానం ఏమిట

పంచాంగం

శుక్రవారం-నవంబరు 22

స్వస్తిశ్రీ శోభకృత్ సంవత్సరం కార్తీకశుక్ల అష్టమి సాయంత్రం గం 5-28 నిం॥ల వరకు తదుపరి నవమి గతరాత్రి గం 2-06 నిం॥ల వరకు దినమంతయూ సర్వసాధారణముగా అశుభము

ఉదయము కొత్తవ్యాపారముల ప్రారంభమునకూ ప్రయాణములకూ ఉద్యోగ ప్రయత్నములకూ శుభము కాదు

మధ్యాహ్న సాయం సమయములు క్రీడారంగ సంబంధ విషయములకూ బహిరంగ సభలకూ శుభము కాదు

వ్యాపారరంగం - వెండి బంగారములు స్థాతువు, షేర్ల ధర తగ్గును మూనెలు నూనె గింజలు ప్రతి జనపనార యదాతథముగా నుండును

ఆంధ్ర భూమి

శుక్రవారం, నవంబర్ 22

ఆకాశమంత పందిరి

యోజనాలపనం నేతలు తాజాగా మళ్ళీ ఒక్కటైన వేసారు:- అది బెదిరింపో అభయమో తెలియదు.- ఐదవ ప్రణాళిక తివారి ముసాయిదాను 1975 మార్చి నాటికి సిద్ధం చేసారట - అర్థిక వనరులగురించి యోజనా భవనంలో జరిగిన తీవ్రమైన పరిశోధనల ఫలితంగా ఐదవ ప్రణాళికను కొంత కత్తిరించక తప్పదని తేల్చుకున్నారు.- దేశంలో అసలే ద్రవ్యోల్బణం ఆపైన చమురుసంక్షోభం వల్ల పట్టిన ఇబ్బందిః- ఇతరబాధలు ఇంకా ఎన్నో ఉన్నాయిః- వాటన్నిటిరీత్యా ప్రణాళిక కుదించి తీరాలిః- 1974-75 సాంవత్సరిక ప్రణాళికకు 4844 కోట్ల రూపాయలు కేటాయించారుః- 1974 సంవత్సరం యింకమీందు పూర్తయినదిః- దాని కేటాయింపులు ఇప్పటికి తేలాయి - అధిక ధరల రీత్యా కేటాయింపులను ఎక్కువ చేయడానికి అవకాశం లేకపోయినటః- అంచేత కుదించిన ధ్యేయాలను కూడా చేరుకోవడం అసాధ్యంః- 1975-76 వార్షిక ప్రణాళికపైన వచ్చేనెల ప్రారంభంలో ఢిల్లీలో చర్చలు జరుగుతాయిః- దానికి తుదిరూపం జనవరి 10 నాటికివస్తుందిః- ఆ తరువాత ఐదవ ప్రణాళికకు తుది మెరుగులు పెడతారుః- దానిని మళ్ళీ ప్రణాళికాసంఘమూ, జాతీయాభివృద్ధి మండలి కేంద్ర మంత్రివర్గమూ, పార్లమెంటూ, తరువాత చర్చిస్తాయి.- ప్రత విధానం 1976 మార్చినాటికి ముగుస్తుంది.- అప్పటికి అన్నీ సవ్యంగా ఉంటే ప్రణాళిక మొదలవుతుంది.- ఎక్కువ ఆలస్యంకాలేదు.- రెండు సంవత్సరాలుమాత్రమే బాయిదా పడినది - 1976 ప్రారంభంలో లోకసభ జనరల్ ఎన్నికలు జరుగుతాయిః- అప్పుడు ప్రజానికి ఈ ప్రణాళిక గట్టం చక్కగా వినియోగించుకోవచ్చును - అది అమలు జరుగుతుందో లేదో భగవంతుడికే తెలియాలికాని, దానివిగూర్చి కర్చలుమాత్రం జోరుగా సాగింది, అమాయక ప్రజలకు ఆశలు పెరుగుతూ ఉంటాయిః- కుందేటికొమ్ము సాధిస్తామని పాలకులు చెబుతున్నకొద్దీ, విశ్వసించేప్రజలు అమాయకులు దేశంనిండా ఉన్నారు.- పాలకుల అధికారానికి వారే శ్రీరామరక్ష.

ఐదవ ప్రణాళికను ఎన్ని సార్లు తిరగ్రాసినా ప్రయోజనం లేదుః- ఏ లక్ష్యాలకోసం పథకాలు ప్రాపేసున్నారుః మొన్న రాజమండ్రిదగ్గర గోదావరి వంతెనకు పారంభోత్సవం చేస్తూ రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అహమ్మద్ గంభీరంగా ప్రజలకు ఒక ఉపదేశం ఇచ్చారుః- జాతీయార్థిక వ్యవస్థ వ్యవసాయ రంగంలో అధికోత్పత్తిపైద ఆధారపడిందన్నారు - కేవలం భారీ పరిశ్రమలు మాత్రమే మన అర్థిక సమస్యల్ని పరిష్కరించ జాలవన్నారుః- కాబట్టి అత్యధిక ప్రాధాన్యం వ్యవసాయరంగానికి ఇవ్వాలిః- ఆ ప్రబోధం ప్రజలకు దేసి లాభమేమిటి! బాలారిష్టపత్సరాలు అయిన కేంద్ర వ్యవసాయమంత్రిగా ఉన్నా ఏమీ సాధించలేకపోయారు.- అయన హయాములో వ్యవసాయరంగం మరింత అయోమయంలో పడినది - ద్రవ్యోల్బణం తారస్థాయినందుకున్న నేటి సమయంలో ప్రణాళికల్ని అమలు జరపడం అసాధ్యటః- అందుకే రెండుసంవత్సరాల నుండి కార్యక్రమాలు పతికిల పడ్డాయి - ద్రవ్యోల్బణం ఎంత దారుణంగా ఉన్నదో నేటి రూపాయికున్న కొనుగోలుశక్తిని బట్టి అర్థంచేసుకోవచ్చు.- 1949 దరం సూచీతో పోల్చితే నేటి రూపాయి నికరమైనవిలువ 17 పైసలని ఇటీవల కొందరు అర్థిక నిపుణులు తేల్చారు ప్రస్తుతం రూపాయి విలువ ఎంతో నికరంగా ప్రభుత్వంకూడా చెప్పలేదు -ద్రవ్యోల్బణాన్ని అదుపులోనికి తేవాలంటే వ్యవసాయోత్పత్తులు సమృద్ధిగా పెరగాలి.- వేరొకమార్గంలేదుః- ఆ ప్రాథమిక సత్యాన్ని ప్రణాళికాసంఘం వారు ఇంతవరకూ ఆదరణలో తిరస్కరిస్తూ వస్తున్నారు - 1972-73 సంవత్సరంలో వ్యవసాయరంగానికి 742 కోట్లరూపాయలు కేటాయిస్తే 1974-75లో దాన్ని 638 కోట్ల రూపాయలకు తగ్గించారుః- ఇందులో ఎంత భాగం సక్రమంగా వినియోగం చేసారో అనుమానాస్పదంః- ఇటీవల లోకసభలో శ్రీ జగజీవన్‌రామ్‌గారు మాటాడుతూ, అధిక ఆహారోత్పత్తి కార్యక్రమాలనిమిత్తం వివిధరాష్ట్రాలకు స్వల్పకాలిక రుణాలక్రింద 45 కోట్ల రూపాయలు కేంద్రం ఇచ్చినదన్నారుః- మూలధనంలోని లోపం ఇలాంటి మాసికల పద్ధతివల్ల తీరదు - ఏ ఉపకారి కాషణం చిట్కాప్రయోగాలు చేస్తూపోవడంతప్ప కేంద్రానికింతవరకూ సమగ్రమైన ఆహార, వ్యవసాయపాలసీ అంటూలేదు

ఆపద్ధర్మ పద్ధతులవల్లనే వ్యవసాయరంగం దెబ్బతిని, అధికోత్పత్తి శాతం క్రమంగా దిగజారిపోతున్నది -1964-65 వరకు సాలీనా అభివృద్ధి మూడు శాతం చొప్పున పెరిగి ఆ తరువాత పడిపోతూ వచ్చినదిః- ప్రస్తుతం అది ఒకటిన్నర శాతం కంటే ఎక్కువలేదుః- ఈలోగా జనాభామాత్రంవిపరీతంగా పెరుగుతున్నదిః- ఆహారోత్పత్తి తరిగి జనాభా ఉత్పత్తి పెరుగుతూ ఉంటే ఆహార పదార్థాల ధరలు అనివార్యంగా పెరుగుతాయిః- ప్రభుత్వంవేసుకొంటున్నఉత్పత్తి అంచనాలు అడుగడుగునా విఫలమౌతున్నాయిః- కిలకం ఎక్కడున్నదిః వ్యవసాయరంగాన్ని ఎవిధంగా ప్రోత్సహించాలో పాలకులకు ఇంతవరకూ అంతు దిక్కులేదుః- పెట్టుబడి ఖర్చులు పెరిగి దానికి తగిన గిటుబాటు లేకపోవడంతో రైతులు,ముఖ్యంగా సన్నకారురైతులు ఇబ్బందుల పాలౌతున్నారుః- కేవలం వ్యవసాయంమీదనే ఆధారపడే మధ్యతరగతి రైతులుకూడా జీవించలేకపోతున్నారు

ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు వ్యవసాయరంగంలో అస్వవ్యస్తపరిస్థితులు కల్పిస్తున్నాయి - తత్ఫలితంగా జాతీయార్థికవ్యవస్థ నానాటికి కొడిగట్టిపోతున్నది.- ఇవన్నీ పాలన్నట్టు కేంద్రానికి ప్రణాళికేతర ఖర్చులు దారుణంగా పెరిగిపోతున్నాయిః- 1975 మార్చి నాటికి బడ్జెట్‌లోటు 670 కోట్ల రూపాయలుంటుందని ప్రస్తుతానికి తెలినది వచ్చే నాలుగేడు మాసాలలోను కేంద్రానికి 130 కోట్ల రూపాయల అదనపు ఖర్చు వచ్చిపడినది.- దాని మంజూరుకోసం మొన్నవే లోకసభలో ప్రభుత్వం సప్లిమెంటరీ డిమాండ్లు ప్రవేశపెటినది - ఇదికాక కేంద్రప్రభుత్వోద్యోగుల కరువుభత్యం అదనపు ఖర్చులు వేరే ఉన్నాయిః- ఏతావతా తెలినదేమిటి! కేంద్రానికి వనరులు తక్కువై ఖర్చులు అనంతంగా పెరుగుతున్నాయిః- పొదుపుచేసే ఉద్దేశ్యం పాలకులకు ఏ కోశానాలేదు.- "తనకు దూర కంతలేదు మెడకొక డోలు" అన్న సామెతగా ఐదవ ప్రణాళికను అకాశమంత పందిరి వేసి అమలుజరుపుతామని పాలకులు ప్రగల్భాలు పలుకుతున్నారు.

అణ్వస్త్రరహిత మండలం సమస్యః

భారత, పాక్ తీర్మానాలు రెండింటికి సమితి కమిటీ ఆమోదం

ఐక్యరాజ్యసమితి, నవంబర్ 21 (పి టి ఐ)

అణ్వస్త్ర రహితమండలం సమస్యపై భారత, పాకిస్తాన్‌ల తీర్మానాలు రెండింటిని ఐక్యరాజ్యసమితి రాజకీయ కమిటీ నిన్న ఆమోదించింది

పాకిస్తాన్ తీర్మానంకన్నా భారత తీర్మానానికి ఆరువోట్లు హెచ్చుగా వచ్చినవి

ఏకాభిప్రాయ సాధనయత్నం విఫలమైన పిమ్మట వోటింగ్ జరిగింది

దక్షిణాసియాలో అణ్వస్త్ర రహితమండలం ఏర్పాటుకు ఆ ప్రాంతంలో లేనిదేశాలే చొరవతో పూనుకోవాలని భారతతీర్మానం, అట్టిమండలం ఏర్పాటుకు సర్వప్రతినిధి సభ నిర్ణయించినట్టుగా పాక్ తీర్మానం పేర్కొంటున్నది

భారత తీర్మానానికి అనుకూలంగా ఇండియా, నేపాల్, భూటాన్, బంగ్లాదేశ్ శ్రీలంక వోటుచేశాయి పాకిస్తాన్ వోటు చేయలేదు.

పాకిస్తాన్ తీర్మానానికి వ్యతిరేకంగా ఇండియా, భూటాన్ వోటుచేశాయి బంగ్లాదేశ్ తాటస్థ్యంవహించింది శ్రీలంక,నేపాల్ రెండు తీర్మానాలకు అనుకూలంగావోటు చేశాయి

అమెరికా రెండు సందర్భాలలోనుతాటస్థ్యవహించింది రష్యా భారత తీర్మానానికి అనుకూలంగావోటుచేసి పాక్ తీర్మానంపై తాటస్థ్యం వహించింది చైనా పాక్ తీర్మానానికి అనుకూలంగా వోటువేసి భారత తీర్మానంపై వోటింగ్‌పాల్గొనలేదు ఫ్రాన్స్ బ్రిటన్ రెండు తీర్మానాల విషయంలోను తాటస్థ్యవహించాయి

24న ఢిల్లీలో మెడికల్ ప్రాక్టీషనర్ల సమావేశం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 21

పలురాష్ట్రాలలో ఆర్ ఎమ్ పి లు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను గురించి చర్చించడానికై అఖిల భారత రిజిస్టర్ మెడికల్ ప్రాక్టీషనర్ల సంఘానికి చెందిన ఉత్తర ప్రాంతం సభ్యులు ఈనెల 24వ తేదీన ఢిల్లీలో సమావేశ మవుతున్నారు.

ఆంధ్రప్రదేశ్ దేశీయ వైద్యబోర్డు సభ్యుడు, దేశీయవైద్య కేంద్రమండలి సభ్యుడు శ్రీ కె సత్యనారాయణస్వామి అధ్యక్షతన ఈ సమావేశం జరుగుతుంది

దక్షిణప్రాంతం ఆర్ ఎమ్ పీల సమావేశం వచ్చేనెల మొదటివారం మద్రాసులో జరుగుతుందని శ్రీ సత్యనారాయణస్వామి చెప్పారు

సహకార సంఘాల మహాసభ వాయిదా

హైదరాబాద్, నవంబర్ 21

ఈనెల 24వ, 25వ తేదీల్లో ఇక్కడ జరుగనున్న రాష్ట్ర సహకార సంగాల ద్వితీయ మహాసభను వాయిదా వేసినట్టు సహకార సంస్థ ఒక ప్రకటనలో తెలియజేసింది

కేంద్ర మంత్రి శ్రీ టి ఏ పాయ్ అనివార్య కారణాలవల్ల ఈ మహాసభకు హాజరు కాలేకపోతున్న దృష్ట్యా దీన్ని వాయిదా వేశారు

అందోలు తాలూకాలో గొర్రెల దొంగతనాలు: ముఖ్యమంత్రికి విజ్ఞాపన

జోగిపేట, నవంబర్ 21

మెదక్‌జిల్లా అందోలు తాలూకాలో గొర్రెల దొంగతనాలు కాలా ఎక్కువైపోయినాయని గొర్రెల మందలపై ఎలుగుబంటి దాడులు సర్వసాధారణ మైనాయని ఆంధ్రప్రదేశ్ కురుమ సంఘపాధ్యక్షుడు శ్రీ బి లక్ష్మణ ప్రసాద్ ముఖ్యమంత్రి జంగం వెంగళరావుకు ఒకమెమొరాండంలో తెలియజేశారు

గొర్రెల మేపకానికి పుష్కల జయగల లేనందువల్ల అడవులలో మందలు నిరిపి రాత్రింబవళ్లుఇళ్లకుమంగళ్లకువదలిఉండవలసి వస్తున్నదని పైగా ఈ దాడుల వల్లగొర్రెల కాపరులకు ఏమాత్రం రక్షణ లేకుండా పోయిందని ఆయన ఆందోళన ప్రకటించారు

బిజిలిపురం, డాకూరు, బరందిబ్బ, కాదరాబాద్, సాయిపేట మొదలైన అనేక గ్రామాలలో గొర్రెలు, మేకల దొంగతనాలు జరిగినట్లు అరుణ తన మెమొరాండంలో వివరాలతోసహా పేర్కొన్నారు

పోలీసు వారికి ఫిర్యాదు చేసుకున్నప్పటికి ఫలితం ఉండడంలేదని సమయం, డబ్బు దండుగ తప్ప ఎట్టి ప్రయోజనం ఉండడంలేదని కూడా ఆయన ముఖ్యమంత్రికి తెలిపారు

ఉన్ని పరిశ్రమకు మూలాధారమైన గొర్రెల రక్షణకు తగు చర్యలు తీసుకొని గొర్రెల కాపరుల భద్రతకు హామీఇవ్వాలని మెమొరాండం ద్వారా ముఖ్యమంత్రిని ఆయన కోరారు

వరంగల్‌లో పోతన మందిరం నిర్మాణం

ప్రభుత్వ సహాయానికై ముఖ్యమంత్రికి విజ్ఞప్తి

వరంగల్, నవంబర్ 21

వరంగల్‌లో పోతన మందిరం నిర్మాణానికి ప్రభుత్వం తక్షణం కనీసం లక్ష రూపాయలను ఇవ్వాలని వరంగల్ పౌర ప్రతినిధివర్గం ఒకటి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేసింది

ఈ ప్రతినిధి వర్గం ఇటీవల ఇక్కడ ముఖ్యమంత్రిని కలిసి సమర్పించిన విజ్ఞాపన పత్రంలో పైవిధంగా కోరింది

ఈ ప్రతినిధి వర్గానికి ఆంధ్ర ప్రదేశ్ నాట్య సంఘం తెలంగాణా మండలం ఉపాధ్యక్షుడు శ్రీ దివ్వెల హన్మంతరావు నాయకత్వం వహించారు

ప్రతిజిల్లా కేంద్రంలో థియేటర్ నిర్మాణానికి సహాయం చెయడానికి ప్రభుత్వం వాగ్దానం చేసినదనీ పేర్కొంటూ ఈ విషయంలో ఇంతవరకు ఎటువంటి చర్యలు గైకొనకపోవడం పట్ల ఈ ప్రతినిధి వర్గం విచారం వ్యక్తం చేసింది

వరంగల్‌లోని సంగీత, నాట్య కళాశాలలో కొత్త కోర్సులను, డిప్లొమా కోర్సులను ప్రవేశపెట్టడం ద్వారా ధనస్థాయిని హెచ్చించాలని కూడా ఈ ప్రతినిధి వర్గం కోరింది

శాత్రాజుపల్లి సకలార్థ సహకార సంఘం ఎన్నికలు

(ఆంధ్రభూమి విలేకరి)

వేములవాడ, నవంబర్ 21

వేములవాడ పంచాయతీసమితి శాత్రాజుపల్లి సకలార్థ సహకార సంఘం ఎన్నికలు ఇటీవల జరిగాయి దిగువవాడు ఎన్నికయ్యారు

అధ్యక్షులు సిహెచ్ వేణుకిషన్‌రావు, ఉపాధ్యక్షులు కె రాంరెడ్డి, కార్యదర్శి కె నర్సింగం, సభ్యులుగా శ్రీయుతులు సామ రామయ్య, సిహెచ్ రంగారావు, గుడిసె మల్లయ్య, మెట్ట రాజమల్లు ఎన్నికయ్యారు

విశాఖలో చేపల రేవు పథకానికి కేంద్రం ఆమోదం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 21

విశాఖపట్టణంలో 8 కోట్ల 50 లక్షల రూపాయల వ్యయంతో చేపల రేవును నిర్మించడానికి కేంద్ర ప్రభుత్వం అనుమతి నిచ్చింది

రాష్ట్రంలో మత్స్యపరిశ్రమ అభివృద్ధికి ఇది ఎంతగానో తోడ్పడుతుంది

రాష్ట్ర మత్స్య పరిశ్రమశాఖ మంత్రి శ్రీ డి మునిస్వామి నేడిక్కడ ఈ వివరాలను తెలియజేస్తూ, మొట్టమొదట ఈ రేవు నిర్మాణానికి 9 కోట్ల 50 లక్షల రూపాయల వ్యయంతో ఒక పథకాన్ని సిద్ధం చేశారనీ అయితే ఇది కొన్నేళ్ళ నుండి అపరిష్కృతంగానే ఉండినదని చెప్పారు

తిరిగి ఇప్పుడు 8 కోట్ల 50 లక్షల రూపాయల వ్యయంతో ఇదే పథకాన్ని సవరించి రూపొందించారు

వారం రోజుల క్రిందట దీనికి కేంద్ర ప్రణాళిక పెట్టుబడుల కమిటి ఆమోదం కూడా లభించింది

కొస్తాతీరంలో చేపల పరిశ్రమ అభివృద్ధికి గల అవకాశాలను పరిశీలించడానికి మద్రాసు సత్యులు గల ప్రపంచ బ్యాంకు బృందం ఒకటి ఈ నెల 26వ తేదీన రాష్ట్రానికి రానున్నట్టు శ్రీ మునిస్వామి చెప్పారు

ఈ బృందం తన పరిశీలన పూర్తి చేసుకొని, అవసరమైన నిధులకై ప్రపంచ బ్యాంకుకు తన నివేదికను సమర్పిస్తుంది

ఈ బృందం వెంట కేంద్ర ప్రభుత్వ అధికారికూడా ఉంటారని ఆయనచెప్పారు

ఈ బృందం 27వ తేదీన విశాఖపట్టణం సందర్శిస్తుంది మరుసటి రోజు కాకినాడ చేరుకుంటుంది

కృష్ణపట్నం, నిజాంపట్నం రేవులను కూడా ఈ బృందం సందర్శిస్తుందని శ్రీ మునిస్వామి చెప్పారు

సరకుల రవాణాకు విశాఖపట్టణం, ఎచిలీపట్టణం రేవుల మధ్య పడవలను నడపడానికి సంబంధించిన ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నదనీ శ్రీ మునిస్వామి తెలియజేశారు

ఈ రెండు రేవుల మధ్య పడవలు నడిపి సర్వీసుకు మంచి గిరాకీ ఉండగలదని ఆయన అన్నారు

ఈ పడవలను నడపడానికి అనుమతి కోసం 11 కంపెనీలు దరఖాస్తులు పెట్టుకొన్నాయిని ఆయన తెలిపారు

ఇందికోసం 8 కోట్ల రూపాయలను సమకూర్చడానికి కేంద్రప్రభుత్వం అంగీకరించినదనీ, పడవలను నడపడంకోసం ఎంపిక చేసిన వారు ఒక కోటి రూపాయలను సమకూర్చవలసి ఉంటుందని ఆయన అన్నారు

షాలిమార్ బిస్కట్లు కంపెనీ కార్మికులకు ఉపాధి చూపించాలని విజ్ఞప్తి

హైదరాబాద్, నవంబర్ 21

షాలిమార్ బిస్కట్లు కంపెనీ కార్మిక సంఘం సభ్యులు నిన్న ఇక్కడ సమావేశమై కంపెనీని శాశ్వతంగా మూసివేయడంవల్ల సిబ్బంది ఎదుర్కొంటున్న ఇబ్బందులను గురించి చర్చించారు

ఈ కంపెనీని శాశ్వతంగా మూసివేయడంవల్ల 800 మంది కార్మికులు నిరుద్యోగులయ్యారు

ఈ మూడు వందల మంది నిరుద్యోగుల ఆకలిబాధకు గురి కాకుండా ఉండడానికి ఉపాధి పొకర్యాల కల్పనకై ప్రభుత్వాన్ని కోరాలని ఈ సమావేశంలో నిర్ణయం గైకొన్నారు

కంపెనీ కార్మిక సంఘం అధ్యక్షుడు శ్రీ బద్రివిశాల్, ఉపాధ్యక్షుడు శ్రీ ఎస్ సర్వింహారెడ్డి ప్రభృతులు ఈ సమావేశానికి హాజరయినట్టు ప్రధాన కార్యదర్శి శ్రీ జంగయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు

బీహార్ ప్రభుత్వాధికారుల సామూహిక సెలవు ఉద్యమం

పాట్నా, నవంబర్ 21 (పి టి ఐ)

జీతాల సవరణ, ఉద్యోగస్థితిగతులు మెరుగుదల మొదలైన కోర్కెలు సాధనకై డిప్యూటీ మేజిస్ట్రేట్లనుండి అడిషనల్ కలెక్టర్లవరకూకల బీహార్ ప్రభుత్వాధికారులు నేడు సామూహిక సెలవు క్యాజువల్ (లీవు) ఉద్యమం ప్రారంభించారు

మూడురోజులపాటు జరిగే ఆ ఉద్యమంలో సంఘసభ్యులైన 2500 మంది పాల్గొన్నారని సివిల్‌సర్వీసు అసోసియేషన్ వర్గాలవారు చెప్పారు

సెలవు దరఖాస్తులన్నిటినీ నిరాకరించి ఎలసిందిగా పైఅధికారులకు ఆదేశాలు జారీ చేసినట్టు ప్రభుత్వవర్గాలవారుతెప్పారు

అల్లాదుర్గం పాఠశాలలో ప్రధాని చిత్రపటావిష్కరణ

మెదక్ నవంబర్ 21

మెదక్ జిల్లాలోగల అల్లాదుర్గం కేంద్ర ప్రాథమిక పాఠశాలలో శ్రీమతి ఇందిరాగాంధి జన్మదినోత్సవం సందర్భంగా ఆమె చిత్ర పటాన్ని ఆవిష్కరించారు

సభకు అధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ ఎ శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఇందిరాగాంధి పేద సమాజ నిర్మాత, బీదలపాలిటి కల్పతరువు, అభ్యుదయవాది అని అన్నారు

ఉపాధ్యాయులు శ్రీ బి సిద్దప్ప, ఎస్ కిష్టయ్య ఎమ్ యాసిన్‌అలీ ప్రభృతులు సభలో ప్రసంగించారు.

ప్రపంచ వ్యాప్తంగా కాగితం కొరత పెరిగే అవకాశం

న్యూయార్క్, నవంబర్ 21 (రాయిటర్)

కర్రగుజ్జు కాగితంకొరతలను త్వరలో నివారించకపోతే పుస్తకంకాని వార్తాపత్రికకాని మన్నుండు అపురూపమైనవిగా సామాన్యునికి అందుబాటులో లేకుండా అయేవిగా తయారయ్యే ప్రమాదంఉన్నదని

కర్రగుజ్జు, కాగితం కొరత ప్రపంచవ్యాప్తంగా పెరిగిపోతున్నది నిరక్షరాస్యతా నిర్మూలనకు కృషిచేస్తున్న పేద దేశాల జనాభాకు ఈకాగితం కొరతవల్ల చక్కుచ నష్టం ఏర్పడవచ్చు

ప్రపంచ ఆహార వ్యవసాయ సంస్థ సమితి అభివృద్ధి కార్యక్రమం ప్రధాన డాక్టర్ ఆర్ ఎల్ భార్గవ జరిపిన పరిశీలనలో కాగితం కొరత 1978 వరకు సంపన్న దేశాలలో ఒక కోటి పదిలక్షల మెట్రిక్ టన్నులకు పెరుగగలదని, తక్కువ ఆదాయంగల దేశాలలో 61 లక్షల మెట్రిక్ టన్నులకు పెరుగగలదని తెల్పారు

సంపన్న దేశాలు పేద దేశాలకు కాగితాన్ని విడుదల చేయాలని సమితి అపీల్ చేయాలని ఆయన సూచించారు పేద దేశాలలో నిరక్షరాస్యతా నిర్మూలనకై వ్రాత కాగితం అవశ్యకత అధికంగా ఉటుందని ఆయన పేర్కొన్నారు

సి.ఆర్.పి ఖర్చుక్రింద కేంద్రానికి రాష్ట్రాలు 40 కోట్లు బాకీ

న్యూఢిల్లీ, నవంబర్ 21 (పి టి ఐ)

సి ఆర్ పి కేంద్ర రిజర్వు పోలీసు దళం సేవలను వినియోగించుకొన్నందుకై రాష్ట్రాలు కేంద్రానికి 40 కోట్ల రూపాయలకుపైగా బాకీపడినవి అలాంటి రాష్ట్ర ప్రభుత్వాలసంఖ్య 15 అని రాజ్యసభలో నేడు దేశీయాంగమంత్రి శ్రీబ్రహ్మానందరెడ్డి వివరించారు

శ్రీ యస్ కుమారన్ ఎన్నికు సమాధానమిస్తూ అందులో బంగాల్‌రాష్ట్రం 17 కోట్లు ఆంధ్రప్రదేశ్ 7 కోట్ల 60లక్షల మేరకు బాకీపడినట్టు ఆయనపేర్కొన్నారు

గోదావరి ఎక్స్‌ప్రెస్ వేళల ప్రకటన

హైదరాబాద్ నవంబర్ 21 (హిస)

హైదరాబాద్, వాల్తేరుల మధ్య డిసెంబర్ 1 నుండి, "గోదావరిఎక్స్‌ప్రెస్"ను ప్రవేశపెడ్తున్నట్టుగా దక్షిణ మధ్యరైల్వే అధికారులు నేడు ప్రకటించారు

ఈ రైలు 14 గంటల 30 నిమిషాలు ప్రయాణం చేస్తుంది

ఈ రైలు డిసెంబరు 1న హైదరాబాద్ నుండి డిసెంబరు 2న వాల్తేరు నుండి బయలు దేరుతుంది

హైదరాబాద్ నుండి రైలు సాయంత్రం 6-10కి బయలుదేరి వాల్తేరు ఉదయం 8-40కు చేరుకుంటుంది తిరిగివాల్తేరులో సాయంత్రం 6-45కు బయలుదేరి హైదరాబాద్‌కు ఉదయం 9-10కి చేరుకుంటుంది

ఈ రైలు సికింద్రాబాద్, లోనగిరి, ఆలేరు, జనగామ్, జాజీపేట, వరంగల్, మహబూబాబాద్, దోర్నకల్, ఖమ్మం, మధిర, విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, నిడదవోలు, రాజమండ్రి, సామర్లకోట, అన్నవరం, తుని, అనకాపల్లి స్టేషన్లలో ఆగుతుంది

ఈ రైలులో పరకల సౌకర్యం కూడా వుంటుంది ఒక మూడు అంచెల గిలి రెండవ తరగతి పెట్టె, ఒక మొదటి, రెండవ తరగతులుకలసిన పెట్టెలుంటాయి కాకినాడ నుండి నాలుగు పెట్టెలను దానికి చేరుస్తారు

రుణాల వసూళ్లలో మెట్టుపల్లి భూమితనఖా బ్యాంక్‌కు ప్రథమస్థానం

కరీంనగర్, నవంబర్ 21

మెట్టుపల్లి భూమి తనఖా బ్యాంకుకు మొత్తం అప్పు కిస్తులను వసూలు చేసినందుకు రాష్ట్రంలో ప్రథమ స్థానం లభించినది ఈ బ్యాంక్ రాష్ట్రమంతా లోనే కాకుండా యావత్ దేశంలోనే ప్రథమ స్థానమును అలంకరించగలిగినది 15 లక్షం మేరకున్న డిమాండ్‌ను ఏప్రిల్ 30వ తేదికి ముందుగానే అనగా నిర్ణీతతేదీకి ముందుగానే మెట్టుపల్లి బ్యాంక్ వసూలు చేయగలిగినది

రాష్ట్ర సహకార భూమి తనఖా బ్యాంక్ వారు మెట్టుపల్లి బ్యాంక్‌కు వరుసగా రెండవ సారి (నిర్ణీత గడువుకుముందుగానే మొత్తం అప్పు కిస్తులను వసూలు చేసినందుకు) రోలింగ్ షీల్డు బహూకరించారు

జిల్లాలోని ఏడు భూమి తనఖా బ్యాంక్‌లలో 1973-74 సంవత్సరంలో నూటికి నూరుపాళ్ళు డిమాండ్‌ను వసూలు చేసిన నాలుగు బ్యాంకులు ఇవి . మెట్టుపల్లి జగిత్యాల, హుజూరాబాద్ మరియు మంథెని

యాకుత్‌పురా శరణాలయం, అధికారుల సస్పెన్షన్

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 21

యాకుత్‌పురాలోని వృద్ధుల, వికలాంగుల శరణాలయం సూపరింటెండెంటును, మాజీ సూపరింటెండెంటును నేడు సస్పెండ్ చేశారు

శరణాలయం నిర్వహణకు సంబంధించిన అక్రమ చర్యలకు పాల్పడ్డారన్న తీవ్ర ఆరోపణలపై వారిద్దరిని సస్పెండ్ చేసినట్టు సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ శ్రీ కె పురుషోత్తమనాయుడు చెప్పారు శరణాలయంలో ఉన్నవారి కోసం బట్టల కొనుగోలు, బట్టల పంపిణీ విషయంలో ఆ అధికారులు ఇద్దరూ అక్రమ పద్ధతులకుపాల్పడినట్టు వారిపై అరోపణ

అక్రమ చర్యలు, విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేశారన్న కారణంగా శరణాలయానికి చెందిన ఇతర ఉద్యోగులందరినీ తక్షణం బదలీచేస్తూ డైరెక్టర్ ఉత్తర్వు చేశారు.

జయ ప్రకాశ్‌తో కాంగ్రెస్ ఎం.పి.ల సమావేశంపై రభస

న్యూఢిల్లీ, నవంబర్ 21 (పీటిఐ)

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సభ్యుడైన శ్రీ చంద్రశేఖర్ నివాస భవనంలో గతరాత్రి శ్రీ జయ ప్రకాశ్ నారాయణ్‌తో జరిగిన ఇష్టాగోష్ఠి సమావేశంపై కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీలోనేడు వివాదం చెలరేగింది

ఆ సమావేశానికి హాజరైన పార్లమెంట్ సభ్యులు ఆత్మస్థైర్యం తెలుపుతూ శ్రీ జయ ప్రకాశ్ సలహా పాటించాలంటూ భారతీయ లోక్‌దళ్ నాయకులు నలుగురు జారీచేసిన ఒక ఎత్తికా ప్రకటన కూడా ఆ వివాదం మరింత తీవ్రరూపం ధరించడానికి దారి తీసింది

ఐదుగురు పార్లమెంటు సభ్యులల్కుండం నేడు ప్రధాని శ్రీమతి గాంధిని కలుసుకుని ఆ సమావేశం ఏర్పాటుపై అత్యంతరాన్ని తెలియజేశారు

దానికి కొంతమంది కాంగ్రెస్ సభ్యులు కూడా హాజరైనారనీ, కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు సమావేశంలో ఈ విషయాన్ని చర్చించాలని ప్రధానికి వారు విజ్ఞప్తి చేసారు

ఈ ప్రతినిధి వర్గంలో శ్రీయుతులు సర్‌పాల్‌కపూర్, శ్రీమతి సుభద్రాజోషీ, కె ఉస్మిత్రిస్టర్, శ్రీ నారాయణ్‌పాండే, శ్రీ జియాఉర్‌రహ్మాన్ రహ్మాన్‌లున్నారు

ఆ సమావేశానికి హాజరైన కాంగ్రెస్ సభ్యులకు సంబాయిషీ నోటీసు జారీచేయాలని కూడా వారు ప్రధానికి చెప్పినట్టు తెలుస్తోంది

ఈ వ్యవహారంపై ముందుగా కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సమావేశంలో చర్చించిన అనంతరం పార్లమెంటరీబోర్డు సమావేశ పర్చగలరని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది

శ్రీ జయప్రకాశ్ చెప్పినది విన్నాక తప్ప ఆ సమావేశాన్ని ఒక పోరాటంగా చేయడం తమ ఉద్దేశ్యం కాదనీ, బీహార్ విధానసభ రద్దు చేయాలనే అభ్యర్థనతో తాము ఏకీభవించడంలేదనీ, వీలైతే ఘర్షణ నివారణా మార్గాన్ని అన్వేషించడం మంచిదని భావించామనీ శ్రీమతి తారకేశ్వరీసిన్హా ప్రభృతులు వేరొక ప్రకటనలో తమ వైఖరి వివరించారు

ఆర్థికస్వాతంత్ర్యం సాధన ఆవశ్యకత

మంత్రి మహేంద్రనాథ్ వివరణ

(ఆంధ్రభూమి నిలేకరి)

నిజామాబాదు, నవంబర్ 21

మనరాజకీయ జాతీయ నాయకుల కృషి ఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం లభించింది కాని దేశప్రజలకు ఆర్థికస్వాతంత్ర్యం సిద్ధించవలసివుంది పేదజనానికి చేపట్టే సహాయ కార్యక్రమాలకు అడ్డు వచ్చేవారిని సంయమ మున్నించదని, మార్కెటింగ్ మంత్రి మహేంద్రనాథ్ కామారెడ్డిలో 13వ తేదీ సాయంత్రము జరిగిన ఒకసభలో అన్నారు

కామారెడ్డి పంచాయతీసమితి అధ్యక్షులు శ్రీ కె పి రాజారెడ్డి స్వాగతం చెప్పారు. జిల్లాపరిషత్తు అధ్యక్షులు శ్రీ కె ఆర్

హైదరాబాదు, మున్సిపల్ కార్పొరేషను

సూపరింటెండింగ్ ఇంజనీరు కార్యాలయము
స్పెషల్ సర్కిల్ (వర్క్స్)
హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్
హైదరాబాద్-500002.

టిట్ టెండరు ప్రకటన

నెం 4/స్లమ్/ఎస్ఇ/ఎస్సిఎస్/ఎంసిహెచ్

తేది: 15-11-1974

వరుస నెం.	పని పేరు	టెండరుడాక్యుమెంటు ఖరీదు	ధరావతు పైకం	పూర్తి చేయుటకు గడువు
1	2	3	4	5
1	సర్కిల్ నెం. 5లో (రాజ్‌భవన్ ఎదుట) మదార్‌సాహెబ్ మక్తాలో స్లమ్ ఇంప్రూవ్‌మెంట్ పథకంక్రింద గుర్తుతుపాను నీటి డ్రైన్‌లు ఏర్పాటు చేయుట	రు 5-15/-	రు 2000/-	4 నెలలు
2.	సర్కిల్ నెం. 5 లో (రాజ్‌భవన్ ఎదుట) మదార్‌సాహెబ్ మక్తాలో స్లమ్ ఇంప్రూవ్‌మెంట్ పథకంక్రింద గుర్తు 8 సీట్ల డబ్బు సీలు మరియు 4 సీట్ల స్నానాలయాలు గల 4 బ్లాకుల కమ్యూనిటీ బాత్స్ మరియు లెట్రిన్‌లు నిర్మించుట	రు 5-15/-	రు 1750/-	4 నెలలు
3.	సర్కిల్ నెం 5 లో (రాజ్‌భవన్ ఎదుట) మదార్ సాహెబ్ మక్తాలో స్లమ్ ఇంప్రూవ్‌మెంట్ పథకంక్రింద గుర్తు ప్రస్తుతం గల లేన్‌లను వెడల్పు చేయుట, సిమెంట్ కాంక్రీట్‌తో పేవింగ్‌కు	రు 5-15/-	రు 2400/-	4 నెలలు
4.	బోలాశంకర్ మక్తాలో స్లమ్ ఇంప్రూవ్‌మెంట్ పథకం క్రింద 6" వ్యాసం సన్-బ్రాంచి సీవరేజ్‌ను వేయుట	రు 5-15/-	రు 1800/-	4 నెలలు
5.	బోలాశంకర్ మక్తాలో స్లమ్ ఇంప్రూవ్‌మెంట్ పథకం క్రింద తుపాను నీటి డ్రైన్‌లు నిర్మించుట	రు 5-15/-	రు 1600/-	4 నెలలు
6.	బోలాశంకర్ మక్తాలో స్లమ్ ఇంప్రూవ్‌మెంట్ పథకం క్రింద ప్రస్తుతంగల సందులను వెడల్పుచేయుట, సిమెంట్ కాంక్రీట్‌తో పేవింగ్ చేయుటకు	రు 5-15/-	రు 1800/-	4 నెలలు
7.	సయ్యద్ అలీగూడలో (మక్కా బాలా బాహి) స్లమ్ ఇంప్రూవ్‌మెంట్ పథకం క్రింద 6" వ్యాసం సన్ బ్రాంచి సీవరేజ్‌ను వేయుట	రు 5-15/-	రు 1800/-	4 నెలలు
8.	సయ్యద్ అలీగూడా (మక్కాబాలాబాహి)లో స్లమ్ ఇంప్రూవ్‌మెంట్ పథకం క్రింద తుపాను నీటి డ్రైన్‌లు ఏర్పాటు చేయుట	రు 5-15/-	రు 2000/-	4 నెలలు
9	సయ్యద్ అలీ గూడాలో (మక్కాబాహి)లో స్లమ్ ఇంప్రూవ్‌మెంట్ పథకం క్రింద 8 సీట్ల డబ్బు సీలు మరియు 4 సీట్ల స్నానాలయాలు 4 బ్లాకుల కమ్యూనిటీ బాత్‌లు మరియు డబ్బాలు నిర్మించుట	రు 5-15/-	రు 1750/-	4 నెలలు
10	సయ్యద్ అలీగూడాలో (మక్ బాలా బాహి) స్లమ్ ఇంప్రూవ్‌మెంట్ పథకం క్రింద ప్రస్తుతంగల సందులను వెడల్పుచేయుట మరియు అస్ఫాల్ట్‌తో పేవింగ్ చేయుట	రు 5-15/-	రు 2510/-	6 నెలలు
11.	సర్కిల్ నెం 5లో పంజగుట్ట స్లమ్‌లో స్లమ్ ఇంప్రూవ్‌మెంట్ పథకం క్రింద 6" వ్యాసం సన్-బ్రాంచ్ సీవరేజ్ వేయుట	రు 5-15/-	రు 1800/-	4 నెలలు
12.	సర్కిల్ నెం 5 లో పంజగుట్ట స్లమ్‌లో స్లమ్ ఇంప్రూవ్‌మెంట్ పథకం క్రింద తుపాను నీటి డ్రైన్‌లు ఏర్పాటు చేయుట	రు 5-15/-	రు 1600/-	4 నెలలు
13.	సర్కిల్ నెం 5లో పంజగుట్ట స్లమ్‌లో స్లమ్ ఇంప్రూవ్‌మెంట్ పథకం క్రింద 8 సీట్ల డబ్బు సీలు మరియు 4 సీట్ల బాత్‌లు 4 బ్లాకుల కమ్యూనిటీ బాత్‌లు మరియు లెట్రిన్‌ల నిర్మాణం	రు 5-15/-	రు 1818/-	4 నెలలు
21	టప్పాచబూత్రా, మరాత్‌వాడి మరియు రవీనీవాడిలో స్లమ్ ఇంప్రూవ్‌మెంట్ పథకం క్రింద ప్రస్తుతంగల సందులను వెడల్పు చేయుట మరియు అస్ఫాల్ట్‌తో పేవింగ్ చేయుట	రు 5-15/-	రు 1875/-	6 నెలలు
22.	సర్కిల్ 4లో సయ్యద్ నగర్‌లో స్లమ్ ఇంప్రూవ్‌మెంట్ పథకం క్రింద తుపాను నీటి డ్రైనులు ఏర్పాటు చేయుట.	రు 5-15/-	రు 1600/-	4 నెలలు
23.	సయ్యద్‌నగర్‌లో ఎస్ ఐ ఎస్ క్రింద 8 సీట్ల డబ్బు సీలు మరియు 4 సీట్ల బాత్‌లు గల 3 బ్లాకుల కమ్యూనిటీబాత్‌లు మరియు లెట్రిన్‌లు నిర్మించుట	రు 5-15/-	రు 1818/-	4 నెలలు
24.	సర్కిల్ నెం 4లో సయ్యద్‌నగర్‌లో ఎస్ ఐ ఎస్ క్రింద ప్రస్తుతంగల సందుల వెడల్పు చేయుట మరియు అస్ఫాల్టుతో పేవింగ్ చేయుట	రు 5-15/-	రు 2510/-	6 నెలలు
25	లక్ష్మీనగర్‌లో జియా టాకీస్ వెనుక ఎస్ ఐ. ఎస్ క్రింద ప్రస్తుతంగల, సందుల వెడల్పు చేయుట మరియు అస్ఫాల్టుతో పేవింగ్ చేయుట	రు 5-15/-	రు 1568/-	6 నెలలు

గమనిక - 1 సీలువేయబడిన టెండర్లు సూపరింటెండింగ్ ఇంజనీరు, స్పెషల్ సర్కిల్, వర్క్స్, ఎం సి హెచ్ హైదరాబాదు వారికి 7-12-1974వ తేదీ సాయంత్రం 4-00 గంటలవరకు స్వీకరింపబడును మరియు అదేరోజున సాయంత్రం 4-30 గంటలకు తెరువబడును టెండరుదార ఆమోదిత ప్రతినిధులు హాజరగుటకు అనుమతి నీయబడినది

2 పేర్కొన్నట్టి టెండరు డాక్యుమెంటు ఖరీదును ఎం సి హెచ్ ట్రెజరీలో స్పెషల్ ఆఫీసర్, ఎం సి హెచ్ శాఖకు హెడ్ ఆఫ్ 11-8కు చెల్లించి సవరు చలానాను టెండరు డాక్యుమెంట్లకైంపే దరఖాస్తుతో జతపర్చి పంపాలి

3 ప్లానులు మరియు స్పెసిఫికేషన్లతో టెండరుడాక్యుమెంటును సూపరింటెండింగ్ ఇంజనీరు, స్పెషల్ సర్కిల్‌వర్క్స్, ఎం సి హెచ్ సర్దార్ మహల్, బార్కినార్ దగ్గరలో, హైదరాబాద్--500002, అం ప్ర కార్యాలయం నుండి 8-12-74వ తేదీ నుండి పనివేళల్లో పొందవచ్చును

4 ఎట్టికారణం చూపకుండా వాయిదాగానైనా, పూర్తిగానైనా లేదా అన్ని టెండర్లను నిరాకరించుటకు హక్కు టెండరును అంగీకరించే అధికారికి గలదు

5 ఎట్టిపరిస్థితులలోనూ టెండరు డాక్యుమెంట్ల ఖరీదు వాపసు చేయబడదు

6 పైటెండరు డాక్యుమెంట్లకై దరఖాస్తులు సూపరింటెండింగ్ ఇంజనీరు, స్పెషల్ సర్కిల్, వర్క్స్, ఎం సి హెచ్ కు 30-11-1974వ తేదీలోగా చేరునట్లు పంపాలి మరియు ఆ తేదీకి తదుపరివచ్చిన దరఖాస్తులు పరిశీలింపబడవు

ఆర్ ప్రభాకరరావు
(బి ఇ ఎఫ్ ఐ ఇ)
సూపరింటెండింగ్ ఇంజనీరు
స్పెషల్ సర్కిల్ వర్క్స్, ఎం సి హెచ్,
హైదరాబాదు.



వరిపంట అభివృద్ధి సమన్వయపథకం కార్యాలయ భవనాలను రాష్ట్రపతి శ్రీ ఫకరుద్దీన్ అలీ అహమద్ గురువారంనాడు రాజేంద్రనగర్‌లో ప్రారంభోత్సవం జరిపిన అనంతరం, వివిధరకాల వరినమూనాలను తిలకించినప్పటి దృశ్యం. రాష్ట్ర వ్యవసాయ, రవాణాశాఖ మంత్రి శ్రీ జె చొక్కారావుకూడా చిత్రంలో ఉన్నారు

శ్రీకాకుళం జిల్లాలో పరిశ్రమల అభివృద్ధికి ప్రభుత్వ కృషి

హైదరాబాద్, నవంబర్ 21

ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమల అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర పరిశ్రమల శాఖ వారు అన్ని జిల్లాలలో తీవ్రతర ఉద్యమాన్ని నిర్వహిస్తున్నారు తిరుపతి, ఖమ్మం, కర్నూలు, బాపట్ల, జహీరాబాదులలో ఇటువంటి ఐదు ఉద్యమాలను ఇదివరకే నిర్వహించారు నవంబరు 18 నుండి 21 వరకు శ్రీకాకుళంలో నిర్వహిస్తున్నారు

చిన్నతరహా పరిశ్రమల సర్వీసుల సంస్థ, ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక అభివృద్ధి సంస్థ ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక పునాది సంస్థల కార్పొరేషన్, పారిశ్రామిక అభివృద్ధి బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆంధ్రా బ్యాంకు, మద్రాసులోని జాతీయ చిన్న తరహా పరిశ్రమల కార్పొరేషన్ వంటి ప్రోత్సాహక సంస్థలు, ఆర్థిక సహాయక సంస్థలు యీ ఉద్యమంలో పాల్గొంటున్నాయి తగిన పథకాలను అమలు జరపడంలో యీ సంస్థలు సహాయ పడ్తాయి

స్థానికంగా లభించే ముడిసరుకులు, అనుబంధ పరికరాల ప్రాతిపదికగా యీ పరిశ్రమల పథకాలను అమలు జరుపుతారు పారిశ్రామిక వేత్తలకు యంత్రపరికరాలకు చెందిన కొటేషన్స్ అందజేయడం ద్వారా హైదరాబాదు, విశాఖపట్నంలోని యంత్రపరికరాల డీలర్లు ఈ ఉద్యమంలో పాల్గొంటున్నారు శ్రీకాకుళంలో కొబ్బరి, సముద్రపు ఉత్పత్తుల అధికంగా లభిస్తున్న పృష్ఠాన్ పరిశ్రమల దారులకు సహాయపడడానికి వీలుగా భావనగర్‌లోని కేంద్ర ఉప్పు, సముద్ర విషయాల కెమికల్ పరిశోధనా సంస్థ, ఎర్రాకులంలోని కొబ్బరి నార ఉత్పత్తుల విషయాల మండలి, హైదరాబాదులోని ప్రాంతీయ పరిశోధనాలయం తదితర సంస్థలనుకూడా ఉద్యమంలో పాల్గొనాల్సిందిగా పరిశ్రమల శాఖ కోరింది' చిన్నతరహా పరిశ్రమల రంగంలో యూనిట్లు పేరు నమోదునుఅక్కడికక్కడే చేస్తారు పథకాలను పరిశీలించి సూత్రప్రాయంగా ఆర్థిక సహాయ సమస్యలను పరిశీలిస్తారు శ్రీకాకుళం జిలాకు చెందిన పారిశ్రామిక వేత్తలు అవకాశాన్ని వినియోగించుకోవాలని పరిశ్రమల శాఖ డైరెక్టరు విజ్ఞప్తి చేశారు

దేశప్రగతికి శాస్త్రీయ, సాంకేతిక పరిశోధనా ఫలితాల వినియోగం

జీవ భౌతిక విజ్ఞాన గోష్ఠిలో రాష్ట్ర విద్యామంత్రి సూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, నవంబర్ 21

జాతి అభివృద్ధి సైంటిస్టుల చేతుల్లో ఉన్నదని అధ్యక్షవహించిన మన దేశంలో సైంటిస్టులకు కొరత లేదని యువసైంటిస్టులు సాంకేతిక నిపుణులు తమతమ రంగాలలో బాగా కృషి చేసి వారి పరిశోధనా ఫలితాలు, దేశాభివృద్ధికి లభించేలా చేయవలసిన అవశ్యకత కలదని రాష్ట్ర విద్యామంత్రి ఎం వి కృష్ణారావు నేడు పేర్కొన్నారు

భారతీయ విశ్వవిద్యాలయాలలో జీవ భౌతికశాస్త్ర బోధన పరిశోధనలపై నిజాం కళాశాలలో ఏర్పాటు చేసిన గోష్ఠికిమంత్రి కృష్ణారావు ప్రారంభోత్సవం చేశారు జీవ భౌతికశాస్త్రం మానవాళి ఇబ్బందుల నివారణకు భారతీయ సమాజాన్ని సాంకేతికంగా అభివృద్ధి పథంలోకి తీసుకొని వెళ్ళడానికి తోడ్పడాలని విద్యామంత్రి అన్నారు మనదేశంలో జీవ భౌతిక విజ్ఞానాన్ని అభివృద్ధి పరచవలసిన అవశ్యకత కలదని ఆయన అన్నారు

శాస్త్రీయ కార్యక్రమాలపాలన్నింటిని సమన్వయ పరచి గరిష్ఠ ఫలితాలను కూడా సాధించాలని మంత్రి కృష్ణారావు సలహా ఇచ్చారు

ఈ గోష్ఠి సందర్భంగా ఏర్పాటు చేసిన శాస్త్రీయ ప్రదర్శనకు విద్యుచ్ఛక్తిశాఖ మంత్రి జి రాజారామ్ ప్రారంభోత్సవం చేశారు, శాస్త్రీయ విజ్ఞానాభివృద్ధిఫలితాలను సమాజంలోని అన్ని వర్గాలకు లభింపచేయాలని సైన్సు, సాంకేతిక రంగాలలో సాధించిన విజ్ఞానాన్ని ఆచరణలోకి తెచ్చేందుకు మానవాళి వివిధ రంగాలలో అభివృద్ధిని సాధించగలుగుతున్నదని శ్రీ రాజారామ్ తెలిపారు

మన దేశంలోని సైంటిస్టులు ఏ ఇతర దేశాల సైంటిస్టులకన్నా ప్రతిభలోను సామర్థ్యంలోను తక్కువవారు కారన్నారు

ఈ గోష్ఠికి ఉస్మానియావిశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు ఎన్ నరోత్తమరెడ్డి అధ్యక్షత వహించారు

జీవ భౌతిక విజ్ఞానాన్ని బోధించడంలో నిజాం కళాశాల అగ్రగామిగా ఉన్నదని, ఈ రంగంలో ఇది చాలా కృషి చేసినదని ఈ విజ్ఞానం రోదసీయానానికి ఎక్కువగా ఉపయోగించగలదని అన్నారు ఈ గోష్ఠి ఏర్పాటు చేయడంలోగల ఉద్దేశాన్నిఆయన వివరించారు.

తొలుత నిజాం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి జి పురాణిక్ మంత్రులకు సైంటిస్టులకు స్వాగతం చెప్పారు మూడు రోజుల ఈ చర్చాగోష్ఠిని ఉస్మానియావిశ్వవిద్యాలయం, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది

'కళా స్రవంతి' తృతీయ వార్షికోత్సవం

హైదరాబాద్, నవంబర్ 21

'అఖండ వాఙ్మయ సంజీవికి మూలకంద మైనది పురాణము' అని శ్రీ జి వి సుబ్రహ్మణ్యం అన్నారు

ఆయన ఇదివరకు ఇక్కడ కళాస్రవంతి తృతీయ వార్షికోత్సవ సభలో 'పురాణ వాఙ్మయం'పై ప్రసంగిస్తూ పై విధంగా అన్నారు

'పురాణములు వేదములకంటె పూర్వమే దేశంలో గాథల రూపంలో వ్యాపించే యన్నవని విమర్శకులు భావిస్తున్నారు సర్గము, ప్రతి సర్గము, వంశము, మన్వంతరము, ఎంతాను చరితము అను పంచ లక్షణాంతో కూడినట్లు ఎంతేదే పురాణము" అని అంటూ ఆయన వివిధ పురాణములను హృద్యంగా వివరించారు

సభకు శ్రీ పాటిబండా మాధవశర్మ అధ్యక్షత వహించారు

ఆచార్య బండపల్లి లక్ష్మీరంజనం 'పురాణ వాఙ్మయం' అను గ్రంథాన్ని ఆవిష్కరించారు

కుమారి గుణలక్ష్మి ప్రార్థనతో ప్రారంభమైన ఈ సభలో సంస్థ కార్యదర్శి శ్రీ బాబుకూడు నరహరి సభికులకు స్వాగతం చెప్పారు సంస్థ ఉపాధ్యక్షురాలు కుమారి కమల అనార్కలి వందన సమర్పణ చేశారు

రాజేంద్రనగర్‌లో మాధవశర్మకు సన్మానం

హైదరాబాద్, నవంబర్ 21

రాజేంద్రనగర్‌లోని ప్రభుత్వోన్నత పాఠశాలలో ఇటీవల శ్రీ పాటిబండమాధవశర్మకు ఘనంగా సన్మానం జరిగింది

శ్రీ కె వెంగళాచారి ఈ సందర్భంగా శ్రీ మాధవశర్మను సభకు పరిచయం చేస్తూ, మాధవశర్మగారు మనకుగల కొద్ది మంది గొప్ప పండితులలో ఒకరనీ, అయిన సంస్కృతాంధ్ర ఆంగ్లభాషలలో నిష్ణాతుడని అన్నారు

శ్రీ మాధవశర్మ తనకు జరిగిన సన్మానానికి సమాధానం చెబుతూ, తిక్కన రచనా శిల్పం గురించి ఉపన్యసించారు

ఈ సభ శ్రీ డి వి సత్యనారాయణ ప్రార్థనాగీతంతో ప్రారంభమైనది

శ్రీ ఎస్ పి నరసింహారావు అతిథులకు స్వాగతం చెప్పగా, శ్రీ డి వి ఆంజనేయులు వందన సమర్పణ చేశారు.

తొమ్మిది సూత్రాల పథకం ఆధారంగా మాత్రమే ప్రధానితో చర్చలు

ఎన్. ఎన్. మిశ్రా, దినేష్‌సింగ్‌లతో సమావేశ

అనంతరం జయప్రకాశ్ నారాయణ్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, నవంబర్ 21 (పి టి ఐ)

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నిన్న ఇక్కడ శ్రీ దినేష్‌సింగ్‌తోను ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకుడు శ్రీ ఎన్ ఎన్ మిశ్రాతోను రెండున్నరగంటలపాటు చర్చలు జరిపారు

మార్క్సిస్టు కమ్యూనిస్టువాది నాయకులు శ్రీయుతులు పి సుందరయ్య ఇయు యస్ ఎంఆర్ పాద్, పి రామమూర్తికూడా శ్రీ జయప్రకాశ్‌నారాయణ్‌తో చర్చించారు జరిపారు చర్చలు ఇంకా పూర్తికాలేదు మళ్ళీ నవంబరు 23న శ్రీ జయప్రకాశ్‌ను కలుసుకొని చర్చలు జరుపుతామని వారన్నారు

తొమ్మిదిసూత్రాల పథకాన్ని రూపొందించడంలో వీరిద్దరూ ప్రధానపాత్ర వహించారు

అంతకుముందు శ్రీ దినేష్‌సింగ్ శ్రీ మిశ్రా ప్రధానిశ్రీమతి ఇందిరాగాంధీని వేర్వేరుగా కలుసుకొని మాట్లాడారు

ప్రధానితోగానీ లేక ప్రభుత్వానికిప్రాతినిధ్యం వహించు మరేవ్యక్తితోగానీ జరిపే చర్చలలో తానుకాలదోషం పట్టిన అంశాలను వదలి తొమ్మిదిసూత్రాలపైనే పట్టుదల వహించగలనని శ్రీ జయప్రకాశ్ ఇక్కడ ప్రకటించారు

ఒక ప్రకటన పత్రికలకు విడుదలచేస్తూ తానురాజీపడడం అసంతృప్తిని శ్రేయోభిలాషులమని చెప్పుకొంటున్న మిత్రులు రాజీపథకాల ఆలోచనకు స్వస్తిచెప్పాలని శ్రీ జయప్రకాశ్ అన్నారు

ఈ మాసాంతంలో జయప్రకాశ్-ప్రధానిఇందిరాగాంధీ చర్చలకు ప్రాతిపదికగా ఉన్న ఈ తొమ్మిదిసూత్రాల పథకంలో బీహారు ప్రభుత్వం రాజీనామా, అసెంబ్లీరద్దు, వచ్చే ఎన్నికలవరకురాష్ట్రపతి పాలన విధింపు ముఖ్యమైన అంశాలు

నవంబరు 1 నాటి బీహార్‌గవర్నరు నుండి చర్చలకోసం ఆహ్వానం, నవంబరు 4 నాటి పాట్నా ప్రదర్శన కార్యక్రమం రద్దు అంశాలుకాలదోషం పట్టినవని శ్రీ జయప్రకాశ్ అన్నారు

శ్రీయుతులు ఎన్ఎన్ మిశ్రా, దినేష్ సింగ్ కలసి రూపొందించిన తొమ్మిది సూత్రాలలో ప్రతిపక్షం కొన్నిసంగతులు అంగీకరించాలా ఉన్నట్టు తలుస్తున్నది అయితే అవినీతి నిర్మూలించడానికి శ్రీ జయప్రకాశ్ ఇదమిత్థమైన సూచనలు చేయవలసిఉంటుంది అంతే గాకుండా శ్రీ జయప్రకాశ్ తానూ ప్రభుత్వమూ ఉమ్మడిగా ఏర్పరచే విద్యాసంస్కరణల కమిటీకి అధ్యక్షత వహించడానికి అంగీకరించవలసి ఉంటుందికూడా

నవంబరు 4 నాటి సంఘటనల విషయంలో ప్రధాని తనకేమీపట్టనట్టుగాఉండడాన్ని శ్రీ జయప్రకాశ్ విమర్శించారు ఏదోయాదృచ్ఛికంగా జరిగిన సంఘటనగా అమెత్రోసిపుచ్చడం శోచనీయమనిఆయన అన్నారు

ఏమైనా తనకు ప్రధానితో వ్యక్తిగతమైన తగాదాలేలేవని శ్రీ జయప్రకాశ్ స్పష్టపరచారు

కాంగ్రెసువాదులు బీహారు ఉద్యమ ప్రాధాన్యాన్ని అవగాహన చేసుకోకుండా కేవలం అంతటగా, బతిరులుగా వ్యవహరిస్తున్నారని శ్రీ డి కె బారువా ఆస్థాన నున్నట్టు సిబ్బంది సంఘం ఒక పత్రికా విడుదలని పాత్రకు పోషిస్తున్నారని శ్రీ ప్రకటనలో తెలిపింది

జయప్రకాశ్ అన్నారు కొద్దికాలంపాటు బీహారుఅసెంబ్లీని రద్దుచేయిస్తానన్న ప్రకటన విదూషక ప్రసంగాలకు మచ్చుతునక అని తిరిగి ఆ ప్రకటన తాను చేయలేదని జైపూరులో ఆయన ఖండించారని శ్రీ జయప్రకాశ్ అన్నారు

ఈ సమర్థనాలంలో బీహారులో ఎంతో మంది రక్తం రోడ్లమీద ప్రవహించిందని వేలాదిమంది జైళ్లలో ప్రస్తుతున్నారని అయిన అన్నారు

నవంబరు 18న గాంధీమైదానంలోతాను ప్రసంగించిన సభకు రెండులక్షలమందు కాంగ్రెస్‌అధ్యక్షుని ఊరేగింపుతో వోలుస్తూ శ్రీ బారువా రప్పించి అంటగాలిస్తూ ప్రచురం చేయడాన్నికూడా ఆయన విమర్శించారు గాంధీమైదానం సభకు మాదు నాలుగులక్షలమందిరాగా బారువా ఊరేగింపులో 25 వేలో 30 వేలో పాల్గొన్నారని తన ఊరేగింపులో 5 లక్షలమందిపాల్గొన్నారని శ్రీ బారువా ప్రకటించుకొన్నారు బీహారులో జరిగిన హింసాకాండ అసత్య ప్రచారం తర్వాత చర్చలకు తాను అంగీకరించకుండా ఉండటం న్యాయమేకాగిలదని, అయినా తాను చర్చలు జరుపడానికి ఎప్పుడూ సిద్ధమేనని చెబుతూ వస్తున్నానని తొమ్మిదిసూత్రాలలో కాందోషం పట్టినవాటిని వదలి అక్కరవాటికోసం పట్టుపట్టగలనని శ్రీ జయప్రకాశ్ నారాయణ్ స్పష్టపరిచారు

బారువా విమర్శ

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి కె బారువా నిన్న ఇక్కడ పార్లమెంటరీయేతర వ్యక్తిగా పార్లమెంటరియన్ సదస్సులో ప్రసంగిస్తూ మహాత్మాగాంధీ హత్యానంతరం ఏ మతోన్మాదశక్తులను నిషేధించాలని శ్రీ జయప్రకాశ్ కోరారా ఆ శక్తులే ఈనాడు బీహారులో శ్రీ జయప్రకాశ్ ఉద్యమాన్ని బలపరుస్తున్నాయని విమర్శించారు

బీహారు ఉద్యమంవెనుక ఉన్నవర్గాలలో జనసంఘ్, ఆర్ ఎస్ ఎస్ ప్రధానమైనవి వంటివని ఇతర రాజకీయపరాలకు అస్తిత్వం లేదని శ్రీ బారువా అన్నారు

శ్రీ జయప్రకాశ్ నభలను నగరాలలో గ్రామాలలో అన్నిరంగాలలో విడదీసి గలమని ఆయన ప్రకటించారు

జయప్రకాశ్ ఆర్ ఎస్ ఎస్ సహాయాన్ని ఎదుర్కొనడానికి అధికారపార్టీ ఎలాంటిదళాన్ని ఏర్పాటు చేయాలని సి పి ఐ ప్రధాన కార్యదర్శి శ్రీ చండ్ర రాజేశ్వరరావు సూచించారు

కోర్కెల సాధనకై నేటి నుండి ఆర్. టి. సి. సిబ్బంది ఉద్యమం

హైదరాబాద్, నవంబర్ 21

సహాయ రూపంలో అదనంగా బోనస్ మంజూరుకు, కరువుభత్యం హెచ్చింపునకు, మేనేజ్‌మెంటు నిరాదరించడంపట్ల నిరసనగా రేపటినుండీ నాలుగు రోజులపాటు రాష్ట్ర రోడ్డు రవాణాకార్పొరేషన్ సిబ్బంది సమ్మెకల మెరకే పని ఉద్యమం 'జరపనున్నట్టు సిబ్బంది సంఘం ఒక పత్రికా విడుదలని పాత్రకు పోషిస్తున్నారని శ్రీ ప్రకటనలో తెలిపింది

27న నగరంలో కాళోజీకి సన్మానం

హైదరాబాద్, నవంబర్ 21

ఎజాకివి, స్వాతంత్ర్యయోధుడు శ్రీ కాళోజీ నారాయణరావు ఎనిమిదో పుట్టిన రోజు సందర్భంగా ఈనెల 27వ తేదీన శ్రీ కృష్ణదేవరాయాంధ్ర భాషానిలయంలో సన్మానం జరుగుతుంది శ్రీ కోదాటి నారాయణరావు ఈ సన్మానసభకు అధ్యక్షత వహిస్తారు ఈ సందర్భంగా ప్రచురించే ప్రత్యేకసంచికను న్యాయమూర్తి కొండా మాధవరెడ్డిగారు ఆవిష్కరిస్తారు నగరంలోని వివిధ సంస్థల ఆధ్వర్యాన ఇతోధికసన్మానం జరుగుతుంది ప్రముఖులు, అభిమానులు ప్రసంగిస్తారు

సవరణ

21-11-74వ తేదీ ఆంధ్రభూమి దినపత్రికలో 4వ పేజీలో ప్రచురింపబడిన శ్రీ కె వెంకటేశ్వరరావుగారి మరణం ప్రకటనలో ప్రచురింపబడిన '24-12-74వ తేదీన 12వరోజు కర్మ జరుపబడును" అనే వాక్యాన్ని '24-11-74వ తేదీన 12వ రోజు కర్మ జరుపబడును అని సవరించి చదువుకొనవలసినదిగా కోరుచున్నాము

(ఆర్-6576)

ప్రకటన

హైదరాబాద్ బోయిగూడ అలియాబాద్ ఇంటినెం 18-4-767/2లో నివసిస్తున్న శ్రీ ఎ యాదయ్యగారి భార్యఅయిన నేను శ్రీమతి ఎ ప్రమీళ అదే ఇస్తీలోని నెం 18 4-251 నుండి 18-4-256 వరకు ఇంటిని అదేఇస్తీలో ఇంటి నెంబరు 18-4-256లో నివసిస్తున్న బీరేశ్ కె బాబయ్యగారి కుమారుడు కె శరణప్ప ఎండి కొనుటకు నిశ్చయించుకున్నాను ఎవరికైనా అభ్యంతరం వున్నయెడల ప్రకటన తేదీనుండి 7రోజులలోపు మాకు తెల్యజేయవలెను లేనియెడల అమ్మకం వ్యవహారం పూర్తిచేసుకోగలను తదుపరి ఎట్టిఅభ్యంతరములు అంగీకరించబడవు

శ్రీపతి ఎ ప్రమీల

నేషనల్ శాంపిల్ సర్వే

ఆర్గనైజేషన్, హైదరాబాద్

కావలెను

ఇన్వెస్టిగేటర్లు (4 షెడ్యూలు జాతులకు రిజర్వు చేయబడినవి) యోగ్యతలు లెక్కలు, ఎకానమిక్స్, కామర్స్ లేదా స్టాటిస్టిక్స్‌లో మొదటి తరగతి బోర్డు గ్రాడ్యుయేట్ ఇతరత కోరదగినవి - (ఎ) చదువుట వ్రాయుట మరియు మాట్లాడే సామర్థ్యంతో తెలుగుమాతృ భాష, (బి) జనాభాలెక్కలతో పాటు శ్రమచేయుట, అర్థం చేసుకొనుట, మంచి శరీరదార్ఢ్యత కల్గివుండాలి, (సి) ఇతర భాషలలో వర్కింగ్‌నాలెడ్జి జీతం రు 330-10-380-ఇ బి-12-500-ఇ బి 15-560 (రెవైజ్‌డ్) వయస్సు - 19 మరియు 28 సంవత్సరాల మధ్య, ప్రొబేషన్ 2 సంవత్సరాలు

ఇతర నిబంధనలు - దరఖాస్తులలో దిగువ వివరాలను వ్రాసి అందించాలి (i) పేరు (ii) పోస్టల్ చిరునామా (iii) పుట్టిన తేదీ (iv) విద్యా యోగ్యతలు, తరగతి లేదా డివిజన్ (v) చదువుట కావలసిన సమయం ధృవపర్చబడిన కాపీలతో దరఖాస్తులను కవరులోనుంచి కవరుపైన ఎడమవైపున ఉద్యోగం పేరు వ్రాసి అసిస్టెంట్ డైరెక్టర్, నేషనల్ శాంపిల్ సర్వే ఆర్గనైజేషన్, 10-2-289/52 శాంతినగర్, హైదరాబాద్-500028కు 15-12-1974వ తేదీలోగా అందజేయాలి

DAVP 602(15)/74

భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్
రామచంద్రాపురం హైదరాబాదు-32

షార్ట్ టిట్ టెండరు ప్రకటన

నెం. 14/74 తేదీ: 4-11-1974

రామచంద్రాపురంలో దిగువ తెల్పిన పనులకు రవాణా కంట్రాక్టర్లనుండి డిప్యూటీకంట్రోలర్ ఆఫ్ స్టోర్స్‌చే సీలువేయబడిన టెండర్లు, డిప్యూటీ కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్, భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్, రామచంద్రాపురం, హైదరాబాదు-32 ఆంధ్రప్రదేశ్‌కు పేర్కొన్నట్టి తేదీలలోగా చేరునట్లుగా కోరబడుచున్నవి టెండర్లు అదేరోజున మధ్యాహ్నం 15-05 గంటలకు డిప్యూటీ కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్ వారిచే తెరువబడును

వరుస నెం	పని వివరము	ధరావతు పైకం డిపాజిట్	పూర్తి చేయుటకు గడువు	టెండరుపారం ఖరీదు	టెండరు స్వీకరించుటకు ఆఖరు తేదీ	టెండరు అమ్మబడే తేదీలు
1	ఇంటి నగరాలు, మౌలాలి మరియు ఇతర పారిశ్రామిక ప్రాంతాలు మరియు జంట నగరాల చుట్టూరా నుండి వివిధ మెటీరియల్‌ను సేకరించుట మరియు బి హెచ్ ఇ ఎల్ రామచంద్రాపురం, హైదరాబాదు-32 కు రవాణాచేయుట మరియు వైస్‌పెర్సా	రు 7,000/-	(1-1-75 నుండి 31-12-75 వరకు ఒక సంవత్సరం	రు 10-00	2-12-74	26-11-74 నుండి 30-12-74

గమనిక 1 ధరావతు పైకం టెంటలేకుండా వచ్చిన టెండర్లు పూర్తిగా నిరాకరింపబడును.
2 ఏట్టి కారణం చూపకుండా ఏ టెండరు లేదా అన్ని టెండర్లను నిరాకరించుటకు లేదా ఏ టెండరునైనా లేదా పాక్షికంగా అంగీకరించుటకు డిప్యూటీ కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్‌కు హక్కుగలదు
3 టెండరు డాక్యుమెంట్లు సరఫరాకై మనియార్డర్లను భారత హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్, రామచంద్రాపురం, హైదరాబాదు-32 కు చెల్లించునట్లుగా పంపాలి క్రాస్డుపోస్టలు ఆర్డర్లు పంపినట్లయితే వాటిని భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్, రామచంద్రాపురం, హైదరాబాదు-32 పేరిట వ్రాయాలి
4 టెండరు డాక్యుమెంట్లను పోస్టు ద్వారా పొందాలనుకొంటే పోస్టేజీ ఖర్చులకుగాను టెండరు డాక్యుమెంట్ల ఖరీదుతోబాటుగా రు 5/- లను అదనంగా చెల్లించాలి.

మెటీరియల్స్ మేనేజర్

వ్యవసాయరంగంపై ఎక్కువ మోతాదులో పన్నులు

రాజ్యసభలో ప్రణాళికా మంత్రి ధార్ సూచన

న్యూఢిల్లీ, నవంబర్ 21 (పి. టి. ఐ)

1975-76 వార్షిక ప్రణాళికకు వనరుల సేకరణకై వ్యవసాయ రంగంపై ఎక్కువ మోతాదులో పన్నులు విధించక తప్పదని ప్రణాళికా మంత్రి శ్రీ డి. పి ధార్ నేడు సూచనప్రాయంగా చెప్పారు.

శ్రీ జెడ్. ఎ అహ్మద్‌కు సమాధానం చెబుతూ ఆర్థిక మంత్రిత్వశాఖ వనరుల మదింపు పూర్తి కావచ్చినదనీ, 1975-76 వార్షిక ప్రణాళికకు ఎంతమేరకు వనరులు అందుబాటులో ఉన్నాయో వెంటనే అందులో ప్రభుత్వం తెలుసుకోగలదని శ్రీ ధార్ అన్నారు

వ్యవసాయరంగంలో పెట్టిన భారీ పెట్టుబడులకు సరితూగేవిధంగానైనా వనరుల సేకరణ జరగాలని శ్రీ ధార్ అన్నారు.

పాట్నా జైలులో చోటులేక కర్పూరీఠాకూరు అతిథి గృహంలో నిర్బంధం

పాట్నా, నవంబర్ 21 (పి.టి.ఐ)

సోషలిస్టు పార్టీ నేత కర్పూరీఠాకూరు అతిథి గృహంలో నిర్బంధం

పాట్నా సెంట్రల్ జైలులో చోటులేక అతిథి గృహంలో నిర్బంధించారు. ఈ విషయాన్ని ఎస్. ఎస్. పి వార్తాపత్రిక సోషలిస్టు పార్టీ నేత శ్రీ కర్పూరీఠాకూర్ తెలిపారు. జైలులో చోటులేక పోవడం వల్ల ఆయన్ను ఇంటిలో నిర్బంధించారు. ఆయన ఇంటి వద్ద పోలీసులు కాపలా ఉన్నారు.

అస్సామ్ గ్రామంలో కాల్పులవల్ల ఒకరి మృతి

11మందికి గాయాలు

గౌహతి నవంబర్ 18 (పి. టి. ఐ)

గౌరీపూర్ జిల్లా కోకరాపడి, గోపాల్ రాయలో ఉద్రిక్తమయిన గుంపులు పోలీసులపై దాడి జరపడానికి ప్రయత్నించగా పోలీసులు జరిపిన కాల్పులవల్ల ఒక వ్యక్తి మరణించాడు. 11మంది గాయపడ్డారు

భాషాసమస్యపై పదర్శనలు. అరుపులు పలు హింసాకాండకు పూనుకొన్నారని వారిని చెదరగొట్టడానికి కాల్పులు జరపవలసివచ్చిందని ఒక పోలీసు అధికారి చెప్పారు

ఈ రెండు గ్రామాలో కర్ఫ్యూ విధించారు

ధోకే ప్రభృతుల అరెస్టు, విడుదల

నాగపూర్, నవంబర్ 21 (పి.టి.ఐ)

కాపల పత్రికలకు హాజరుకాకుండా మాజీ ఎం.ఎల్.ఎ రెస్పాన్సెంట్ కాపల పిత్రు అతను అరెస్టయినందుకు నిరసనగా ఉద్యమించినందుకు మహారాష్ట్ర రాష్ట్ర సంరక్షణ సమితి అధ్యక్షులు పాండ్ మెంట్ పత్రులు శ్రీ జె. బి. రోడే శ్రీ రామ్‌పాల్ కాపల పత్రులు గాజా విశ్వేశ్వర్ రావు ఎస్ ఆర్. కర్మేరేను మరి 141 మంది కార్యకర్తలను పోలీసులు మొన్న అరెస్టు చేశారు

అరెస్టు తీసిన 145 మంది మీద పోలీసు మీద హత్యకు పరిగణ వ్యతిరేకంగా పోరాడి కేసులు విడుదల చేశారు.

బేడీ ఉదంతంపై రాజ్యసభలో ప్రస్తావన

న్యూఢిల్లీ నవంబర్ 21 (పి. టి. ఐ)

బార్సా తీరంలో బహరాంగ తనుక్కు బేడీ ఉదంతం విన్న రాజ్యసభలో ప్రస్తావనకు వచ్చినది వెస్టిండీస్‌లో జరిగే మొదటి టెస్ట్‌లో ఈ స్పిన్ బౌలర్ ఆడగాడని తెర్చుకోలేకపోవడం పట్టి పెండెంట్ సభ్యుడు శ్రీ బాబాలాల్ వర్మ అధ్యక్షతనం చెప్పారు

పశ్చిమ తరాల సమాజానికి ఈ అంశాన్ని వస్తావిసూ బేడీ క్రమశిక్షణా రాహిత్యానికి విరుగ్ధ క్షేమాలని కాని ఈ విధంగా అతనిని న్యూనత పరచరాదని ఈ ఆటగాడు లేనిది జట్టు కిక్కట్టు కష్టం కాదని శ్రీ వినాయ్ అన్నారు

త్రిపోలీ సమావేశంలో నెహ్రూకు జోహార్లు

న్యూఢిల్లీ నవంబర్ 21

విదేశాంగమంత్రి శ్రీ దినేష్ సింగ్ యుగోస్లావియా తమ్మిపు మంగాండ్ పోలియా, హంగేరీ రాయబారులు త్రిపోలీలో జరిగిన 145 తేదీన జరిగిన రాయబారుల కార్యాలయం ప్రారంభించిన ఒక సభలో జవహర్‌లాల్ నెహ్రూకు జోహార్లర్పించారు ఇటీవల లండన్‌లో జరిగిన కామన్వెల్త్ పార్లమెంటరీ సంఘం కార్యదర్శి లో జరిగిన స్మారక సభలో పాల్గొని ఇటీవల పాటు రిపబ్లిక్‌లో కొత్తగా ఇటి వినిపించిన ఈ సభ ముగిసింది

Printed by K. M. Parabhiram B.A. for the Proprietors of The Deccan Chronicle Press 34, Sarojini Devi Road Secunderabad Managing Editor and Publisher: K. R. Nanda (2nd) L.M.L.E Editor: Gore Sastry

ఇబ్రాహీమ్ పట్నం సమితిలో ఎరువుల పంపిణీ ఏర్పాట్లు తనిఖీ

ఇబ్రాహీమ్‌పట్నం, నవంబర్ 21

ఇబ్రాహీమ్‌పట్నం, సమితిలో ఎరువుల పంపిణీ ఏర్పాట్లను తనిఖీ చేయడానికై సమితి అధ్యక్షుడు శ్రీ ఇ వెంకటరెడ్డి ఇటీవల 30 గ్రామపంచాయితీలలో పర్యటన జరిపారు.

బి డి ఒ శ్రీ లక్ష్మీప్రసాద్ సమితి వ్యవసాయ విస్తరణాధికారి శ్రీ ఐజాజ్ హుస్సేన్ ఈ పర్యటనలో ఆయన వెంట ఉన్నారు.

ఆయన ఈ పర్యటనలో బంహీనవర్గాల ప్రజలు చిన్న తరహా రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గురించి తర్చలు జరిపారు.

కరీంనగర్‌లో గ్రంథాలయ వారోత్సవం

కరీంనగర్, నవంబర్ 21

కరీంనగర్‌లో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు వారంరోజులుగా జరిగినవి ప్రారంభోత్సవ కార్యక్రమంకు సెషన్స్ జడ్జి శ్రీ సి. శ్రీరాములు ముఖ్యఅతిథిగా ఉండి ఆ రోజు పుస్తక ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేసారు. శ్రీ జి. నారాయణరావు (పి.వి.టు కలెక్టర్) కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు శ్రీ వి. వెంకటరామారావు అతిథులకు స్వాగతం పలికారు కార్యదర్శి శ్రీ సయ్యద్ అలీ హస్మి వారోత్సవాల ప్రాముఖ్యత గురించి వివరించారు.లెక్చరర్ శ్రీ హెచ్. నర్సింహశాస్త్రి. గ్రంథాలయం ప్రాముఖ్యతను తెలిపారు. శ్రీ కె. సుధాకర్ కూడా ప్రసంగించారు

శ్రీ యం. గోవర్ధనరెడ్డి వందన సమర్పణ చేసారు.

ఇథియోపియాలో విమాన ప్రమాదం: ఇద్దరి మరణం

అడిస్‌అబాబా, నవంబర్ 21 (ఏ. ఎన్.పి)

ఇక్కడకు 8 వందల కిలోమీటర్ల దూరంలోగల సొద్దు విమానాశ్రయంనుండి బయలుదేరిన వెంటనే డి.సి. 3 విమానం కూలిపోగా పైలెట్టు, కో-పైలెట్టు మరణించారని ఇథియోపియా విమానసంస్థ అధికారి ప్రతినిధి ప్రకటించారు.

ఇబ్రాహీమ్‌పట్నం పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ వెంకటరెడ్డి వ్యవసాయ విస్తరణాధికారి శ్రీ అజీజ్ హుస్సేన్, గొట్లూర్ సర్పంచ్ శ్రీ హస్మత్ అలీఖాన్‌లు ఎరువుల పంపిణీ తనిఖీకై గ్రామంలో పర్యటించినప్పటి దృశ్యం.

అహింసామూర్తి-మహావీరుడు

[జైన మహావీరుని 2500 నిర్వాణోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావుగారు, ఆకాశవాణి, హైదరాబాద్ కేంద్రంనుంచి చేసిన రేడియో ప్రసంగం.]

అహింస అనేమాట యిటీవలి కాలంలో మనకు గాంధీజీ నేర్పారు. ఆయనలాగా పూర్తిగా దాన్ని ఆచరించడం మనకు చేత కాకపోయినా, దానిమీద పూర్తినమ్మకంతో పని చేసుకుపోతున్నాం. అయితే అహింస అనేది గాంధీగారు కొత్తగా తెచ్చిన సూత్రమా అంటేకాదు. అంతకుముందు వున్నదే. గాంధీగారు దానికి తిరిగి ప్రాణం పోశారు. ఆయన ఆచరించి చూపించారు. మన అందరిచేతా ఒప్పించారు.

క్రీస్తుకు పూర్వమే మహావీరుడు, బుద్ధుడు మనకు అహింసా సూత్రం అందించారు. ఆమహాపురుషులు చెప్పిన అహింసా సూత్రం ఆధారంగా జైన మతము, బౌద్ధమతము మన దేశంలో పుట్టాయి. ప్రపంచమంతటిలోనూ మన దేశమే ముందుగా అహింస అనే యీ వెలుగును పంచిపెట్టింది.

మహావీరుడు జైనమత ప్రవక్త. ఆయన్ను 'అహింసావతారం' అనిగాంధీజీ ప్రశంసించారు. భగవాన్ మహావీరుడు నిర్వాణం చెంది రెండువేల ఐదువందల సంవత్సరాలయింది. అంటే 25 శతాబ్దాలు గడిచిపోయాయి. 25 సంవత్సరాలు గడిస్తేనే మనం "సిల్వర్ జూబ్లీ" జరుపుకుంటాము. 25 శతాబ్దాల తరువాత గూడా ఒక మహాపురుషుణ్ణి మనం స్మరించుకుంటున్నామంటే ఆయన ఎంత గొప్పవాడో చెప్పడమెందుకు? అటువంటి మహాపురుషులు యుగయుగాలుగా నిలిచివుంటారు. రాముడు, కృష్ణుడు ఎలాంటివారో మహావీరుడు, బుద్ధుడు, గాంధీజీ అలాంటివారే. వారు మానవ చరిత్రలో చిరకాలం నిలిచివుంటారు. మానవజాతి ఎంతకాలం గడిచినా వారిని మరిచిపోలేదు

క్రీస్తు పూర్వం మనదేశంలో ప్రజాతంత్ర రాజ్యాలు వుండేవి ఆ రోజుల్లో వాటిని గణతంత్ర రాజ్యాలు అని పిలిచేవారు. వజ్జి, విదేహ, వైశాలి మొదలైన రాజ్యాలు గణతంత్ర రాజ్యాలు. వైశాలి రాజు పేటకుడు తన కూతురు త్రిశలా దేవిని సిద్ధార్థుడు అనే రాజుకు యిచ్చి పెండ్లి చేశారు ఆ పుణ్యదంపతులకు క్రీస్తు పూర్వం 599 సంవత్సరంలో మహావీరుని జననం. మహావీరుడు తల్లికడుపులో వుండగానే రాజ్యం మూడు పూవులు ఒక్క కాయలుగా బాగా వృద్ధి చెందింది. అందువల్ల తండ్రి తన కుమారుడికి "వర్ధమానుడు" అని పేరు పెట్టాడు చిన్నపిల్లవాడుగా వున్నప్పుడే ధైర్య సాహసాలను చూపి మహావీరుడు అనిపించుకున్నాడు. అందువేత చివరకు ప్రజలు ఆయన్ను "వర్ధమాన మహావీరుడు" అని పిలుచుకున్నారు

చిన్నతనంలోనే మహావీరుడిలో పరిగణించదగిన లక్షణాలు కనిపిస్తూ వుండేవి. ఆయన తల్లి భయపడింది తనకొడుకు సన్యాసి అవుతాడేమోనని కాని మహావీరుడికి తల్లిదండ్రులంటే చాలా భక్తి. వారి మనసుకు కష్టం కలిగించే ఏ పని తాను చేయగూడదనుకొన్నాడు అలా వారికి మాట యిచ్చాడు కూడా. తల్లిదండ్రులు చనిపోయింతర్వాత అన్న గారి అనుమతి తీసుకొని ఆయన సన్యసించారు. ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ 12 సంవత్సరాలు ఘోర తపస్సు చేశాడు కైవల్యజ్ఞానం పొంది చివరి తీర్థంకరుడిగా ప్రజల మన్నన పొందాడు.

ఇక్కడ మనం ఒక ముఖ్యమైన విషయం గమనించాలి అహింసా సూత్రాన్ని గాంధీ గారు ఎలా కొత్తగా పుట్టించలేదో అలాగే మహావీరుడు కూడా జైన మతాన్ని కొత్తగా పుట్టించ లేదు. జైన ధర్మం చాలా పురాతనమైనదని పండితులు నిరూపించారు. మహావీరుడు ఆ ధర్మాన్ని బాగా ప్రచారం చేసి ప్రజలచేత ఒప్పించాడు.

ఆ రోజుల్లో మతం పేరుతో జరిగే అన్యాయాలను, ఆడంబరాలనూ ఆయన ఖండించాడు. "వట్టిమాటలు కట్టి పెట్టోయ్" అన్నట్లు మాటలతో కాకుండా ధర్మాన్ని ఆచరించి చూపాలని ప్రజలకు బోధించాడు ధర్మాన్ని ఆచరించే వారికి దేవతలుకూడా నమస్కరిస్తారని మహావీరుడు చెప్పాడు. సంఘంలో కొందరు గొప్ప, కొందరు తక్కువ అనే వాదాన్ని ఆయన ఖండించాడు. గుడ్డి నమ్మకాలతో, సంప్రదాయాలతో చీకటిలో ప్రయాణం చేస్తున్న సమాజానికి మహావీరుడు ఒక కొత్త వెలుగును చూపించాడు.

అహింస, సత్యం, దొంగతనం చేయకపోవడం, ఎవరి వస్తువులను తీసుకోకుండా వుండడం, బ్రహ్మచర్యం - అనే యీ సూత్రాలను ఆయన బోధించాడు. మహావీరుడి బోధలకు యివే పునాదులు.

మహావీరుడుతనవాదాన్ని ప్రచారం చేయడానికి అనేక మంది పండితులతో తలపడి వాదించి వారిని ఓడించాడు. మహా మహా పండితులు ఎందరో ఆయనకు శిష్యులైనారు

మహావీరుడు ధర్మాన్ని ఆచరించవలసిన అవసరాన్ని గురించి పదే పదే నొక్కి చెప్పారు. అందరు మానవులూ సమానులే అన్నాడు. జాతి భేదం, వర్ణ భేదం మొదలగు వాటివల్ల ఒకరు గొప్పా, ఒకరు తక్కువాదని బోధించాడు. ఆడంబరాలను ఖండించాడు. ఆయనది అమరవాణి. అది దేశ కాలాలకు అతీత మైనది.మానవ జాతి కళ్యాణానికి రాచబాట. మహావీరుని ధర్మ బోధలు అశాంతితో సతమతమవుతున్న నేటి మానవ సమాజానికి మార్గాన్ని చూపే మణి దీపాలు అంతటి ధర్మాన్ని అందించిన అవతార పురుషుడు మహావీరునికి మానవజాతి ఎంతో ఋణపడి వుంది.

ఆ మహా పురుషునికి అందరం జోహార్లు అర్పిద్దాం.

జలగం వెంగళరావు

ముఖ్యమంత్రి

జర్నలిస్టేతర సిబ్బందికి చట్టబద్ధమైన వేజ్ బోర్డు

రాజ్యసభలో బిలు ప్రతిపాదన

న్యూఢిల్లీ, నవంబర్ 21 (పి.టి.ఐ)

వార్తాపత్రికలలోని జర్నలిస్టేతర సిబ్బందికికూడా చట్టబద్ధమైన వేజ్‌బోర్డు నిర్మించడానికై కేంద్ర పభుత్వానికి అధికారమిచ్చే బిల్లును కార్మికమంత్రి శ్రీరఘువీరారెడ్డి నిన్న రాజ్యసభలో ప్రవేశపెట్టారు

వర్కింగ్ జర్నలిస్టుల సర్వీసునిబంధనల చట్టాన్ని సవరించడంద్వారా ఈ అధికారాలను సంక్రమింపచేసుకోవాలని కేంద్రం తలపెట్టినది

వర్కింగ్ జర్నలిస్టులకు, జర్నలిస్టేతర సిబ్బందికికూడా సాధ్యమైనంత త్వరలో చట్టబద్ధమైన వేజ్‌బోర్డులుఏర్పాటు చేయాలని ఈరెండు వేజ్‌బోర్డులకు ఒకే అధ్యక్షుని, ఒకే సెక్రెటేరియట్‌ను ఏర్పాటుచేయాలని పభుత్వం సంకల్పించినట్టు వివరించారు

వేజ్‌బోర్డు ఏర్పాటు చేసినప్పుడు వార్తాపత్రికల యజమానుల పతినిధులు ఇద్దరు జర్నలిస్టేతర సిబ్బంది పతినిధులు ఇద్దరు ఇండిపెండెంటు సభ్యులు ముగ్గురు బోర్డు సభ్యులుగా నియమింప బడతారు. ఇండిపెండెంటు సభ్యులలో ఒకరు హైకోర్టు లేక సుప్రీమ్‌కోర్టు న్యాయమూర్తి అయి ఉండాలి. అయిననే బోర్డు చైర్మన్‌గా నియమిస్తారు

స్మగ్లర్లకు టెలిఫోన్ కనెక్షన్‌లు తీసివేయాలని సూచన

న్యూఢిల్లీ, నవంబర్ 21 (పి.టి.ఐ)

పదివేలమంది స్మగ్లర్లు. వారిలో లంచాలు కలవారికి బొంబాయిలో టెలిఫోన్ కనెక్షన్లు ఇచ్చారని సోషలిస్టు సభ్యుడు శ్రీ మధు లిమయే నిన్న లోక్‌సభలో చెప్పారు

అక్రమసంపాదనచేసిన వారికి. సంఘ వ్యతిరేక శక్తులకు టెలిఫోన్ కనెక్షన్లు తీసివేసి, అవసరమున్న సక్రమమైన దరఖాస్తుదారులకు ఈ టెలిఫోనులు ఇవ్వాలని ఆయన సూచించారు స్మగ్లర్లు,మధ్యదారులు టెలిఫోన్ సౌకర్యాలను విరివిగా వినియోగించుకొని లక్షలాది రూపాయలు ఆర్జిస్తున్నారని ఆయన అన్నారు.

మహాలక్ష్మి మందిరంలో పూజా కార్యక్రమాలు

హైదరాబాద్ నవంబర్ 21

వివేకనగరు (చిక్కడపల్లిలో) శ్రీ మహాలక్ష్మి మందిరమున ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి సూర్యనమస్కారములు మధ్యాహ్నం 1 గంట నుండి మహాలింగార్చన శ్రీ రూపిశాల సూర్యనారాయణ శర్మచే నిర్వహింపబడును.

విశ్వనాథ ప్రతిభ సంపత్తికి యువభారతి సభలో పలువురు వక్తల నివాళి

హైదరాబాద్, నవంబర్ 21

'ఎంతటి మహాకవులయినా పతిభావ్యుత్పత్తి అభ్యాసాల్లో ఏదో ఒకటి పుష్కలంగా ఉంటాయిగాని మూడూ సమంగా పోటీపడుతూ పుష్కలంగా ఉండి రాబోయిన సర్వసాహిత్య విశ్వనాథుడు తెలుగునాట శ్రీ విశ్వనాథ సత్యనారాయణ ఒక్కరే నని కవి సమ్రాట్ విశ్వనాథను గురించి సాహిత్యోపన్యాసమిస్తూ, ఆయనలో,ఆయన సాహిత్యంతో అతి సన్నిహిత పరిచయం గల ఆచార్య దివాకర్ల వేంకటావధాని పకటించారు తెలుగు సాహిత్యంలో ఆయన చేపట్టని ప్రక్రియ లేదు. చేపట్టి అనితర సాధ్యంగా నిర్వహించని ప్రక్రియలేదని వివరిస్తూ డా॥ దివాకర్ల విశ్వనాథ తొలి రచనలైన "గిరి కుమారుని పేపగీతాలు" నుంచి విశ్వనాథవారి పకలోహ వైభవ సనాథమైన రామకథ "శ్రీమద్రామాయణ కల్పవృక్షం" వరకూ అన్ని రచనలనూ స్థాలీపులాకంగా పరిశీలిస్తూ పరిచయ ప్రసంగం కావించారు

ఎలిజీవంటి వరలక్ష్మీ త్రితితో శ్రీ సత్యనారాయణ తనతొలి భార్య స్మృతులను గురించి ఎంతటి వర్ణనలు జేసినదీ వివరించారు. తెలుగులోగల శతక వాంగ్మయంలో మకుటాయమాన మనదగిన "మాస్వామి" (విశ్వేశ్వర శతకం) ఆయన దురుచరిత్ర, ప్రద్యుమ్న చరిత్ర పటంగా వ్రాశారు.నన్నయ్య మాత్రమే వ్రాయనేర్చిన మధ్యాక్షరలను మళ్ళీ విశ్వనాథవారు చేపట్టివ్రాసి విశ్వనాథమధ్యాక్షరల గ్రంథానికి కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారంపొందారు. విశ్వనాథపంచశతి పేరుతో ఆధునిక లోకగమనాన్ని వ్యంగ్యంగా విమర్శిస్తూ వ్రాసిన సత్య నారాయణలోని చమత్కారాన్ని శ్రీ దివాకర్ల వివరించారు. తెలుగుదనపువులు, ఆంధ్రప్రశస్తిలోని తెలుగుతనాన్ని జాతీయ భావాన్ని శ్రీ అవధాని వెల్లడించారు.

యువభారతి పదకొండవ వార్షికోత్సవాల సందర్భంగా స్థానిక ఆంధ్ర సారస్వత పరిషత్ హాలులో ఏర్పాటుచేయబడిన "పతిభాలహరి" ఉపన్యాస పరంపరలో కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణను గురించి గత ఆదివారం ఆచార్య దివాకర్ల వేంకటావధానిగారు ప్రసంగించారు

క్రిక్కిరిసిన ఆంధ్ర సారస్వత పరిషద్భవనంలో జరిగిన ఈ సమావేశానికి ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆంధ్రశాఖాధ్యక్షులు డా॥ వి. రామరాజు అధ్యక్షత వహించి, శ్రీ జువ్వాడి గౌతమరావు రచించిన "విశ్వనాథ కవితా వైభవం" పుస్తకాన్ని ఆవిష్కరించారు.

డా॥ రామరాజు తమ ప్రసంగంలో విశ్వనాథ సత్యనారాయణ అంటే మూఢ భక్తిగల వారెందరో పరమ ద్వేషం కల వారుకూడా అంచరనీ, అందుకే ఆయన వివాదాస్పదుడైన కవి అయ్యాడనీ అన్నారు. ఆయన భక్తులే ఆయన ఇమేజ్ తగ్గడానికి కారకులన్న అభిప్రాయాన్ని ఆయన వెల్లడించారు శ్రీ సత్యనారాయణ చేసిన సాహిత్య కృషి ఒక్కవ్యక్తిగా ఎవరూ చేయలేనిదని ఒప్పుకోక తప్పదనీ, భారతీయ సంప్రదాయ సర్వస్వాన్ని తన రచనలలో నిక్షిప్తంచేసి ఆయన సృష్టించిన వాంగ్మయం అపారమైనదనీ రావణాసురుడంతటి ఆయన రామాయణం వ్రాశాకే మోక్షం ఒస్తుందనీ శ్రీ రామరాజు అన్నారు

శ్రీ జువ్వాడి గౌతమరావు ఉపన్యసిస్తూ నన్నయనాటినుండి ఈనాటివరకు ఆంధ్ర సాహిత్యంలో విశ్వనాథవంటి ప్రతిభాశాలి మరొకరు లేరన్నారు ఆయన వ్యక్తిత్వాన్ని బట్టికాక ఆయన కవిత్వాన్ని బట్టి ఆయనకు విలువకట్టాలని శ్రీ గౌతమరావు అన్నారు. శ్రీ సత్యనారాయణ అనుభూతి దివ్యమైనది ప్రతిభ రాక్షసమైనది.ఆయన రావణాసురుని ప్రతిభలో రామాయణం వ్రాశారన్నది నిజం. సర్వవిధాలా వ్రాయగల సమర్థుడాయన అని శ్రీ గౌతమరావు పేర్కొన్నారు

ముఖ్యఅతిథిగా వాల్గొన్న న్యాయమూర్తి శ్రీ కొక్కా రామచంద్రరావు మాట్లాడుతూ విశ్వనాథ గురించి మాట్లాడడం వెయిపడగలుగా విస్తరించిన ఆయన సాహిత్యాన్ని వేలెత్తిచూపడం వంటిదని అన్నారు సంస్థ కృషిని అభినందిస్తూ సార్వజనీనంత తక్కువ వెలకు వీలైనంత ఎక్కువ మందికి ఉత్తమ సాహిత్యాన్ని అందియ్యాలన్న లక్ష్యంతో కృషిచేస్తున్నందుకు ప్రశంసించారు

మూడుగంటలపాటు జరిగిన ఈ సాహితీ సభలో శ్రీ విశ్వనాథ కవిత్వాన్ని గురించిన వివరణలో జరిగిందిగాని ఆయన సృష్టించిన వచనవాంగ్మయం గురించిన సమీక్ష జరుగలేదు

చొలేటి శ్రీ సుభాష్‌బాబు ప్రస్తావన, కుమారి వి. వి. శారద ప్రార్థన, కుమారి కొమరగిరి కృష్ణకుమారి మంగళాశాసనం చేయగా. శ్రీ విశ్వనాథసూర్యనారాయణ స్వాగతంపలికారు.శ్రీటి.వి.సు బహుజ్ఞాశ్రీ విస్తృపాలు గావించారు. శ్రీ మాడభూషి అనంతాచార్య వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

మూతిపంకుకు
పౌడర్
పెడితేనా
ఎవరికైనా
అసహ్యమే!

డిప్టెరెక్స్ పౌడి
డిప్టెరెక్స్ పౌడి
మీ పంటలను
నాశనం చేసే
లద్దె పురుగులను
తప్పక
అరికడుతుంది

డిప్టెరెక్స్ పౌడి అద్దె
పురుగులు ఎదిగియున్న
చళలో కూడా బాగా
పనిచేస్తుంది. ఇది
తక్కువ విషకరమైనదని
అందువే వాడుటకు
అపాయము లేనిది. దీని
పంటిలో వున్న
కరపత్రాన్ని చదివి
అప్లై వాడండి.
డిప్టెరెక్స్ ఇతర
బేయర్ క్రిమినాశక
మందులు వలెనే
చాలా శ్రేష్ఠమైనది.
నమ్మకంతో వాడండి.

BAYER నాణ్యతగల బేయర్ క్రిమినాశకాలు

రోజూ 2 ఆటలు 1.30, 9.30
మధ్యాహ్నం 3 గంటలకు ప్రత్యేక మ్యాట్నీ గలదు
"బాంబే సర్కస్"
హైదరాబాదు గోపాలపురం గ్రా.దిలో
ఫోను: 57400
అడ్మిషన్ రేటు స్పెషల్ రు 5/- మొదటి తరగతి రు 3.50 రెండవ తరగతి రు 2.50 గ్యాలరీ రు 1.50
పిల్లలకు 3 నుండి 10 సంవత్సరాల వయస్సు రు 3.5, రు 2.50, రు 1.50
రు 1/- మాత్రమే
అడ్వాన్స్ బుకింగ్
ఉదయం 11 గంటల నుండి 8.00 గంటల వరకు రు 5/- మరియు రు 3.50/-
తరగతులకు సూచనలు
అన్నితరగతులలో స్త్రీలకు ప్రత్యేక బుకింగ్ విండోలు గలవు
గ్యాలరీలో స్త్రీలకు ప్రత్యేక సీటింగ్ ఏర్పాటు గలదు
కారు పార్కింగ్ సౌకర్యాలు గలవు
(IZRA)

అమ్మకం
అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ సివిల్ సప్లయిస్ డిపార్టుమెంటులో సహాయకుల్ అనే పోస్టులో ఖాళీ గలదు అట్టి అభ్యర్థులకు కనీసం 6000 రూ. జీతం చొప్పున 3 సం॥ రాలకు 6000 రూ. స్కూళ్ళకు తరలింపులకు, గోదాములకు వెళ్ళే వాహనాలు అగినవి
సంప్రదించండి.
జమాలుద్దీన్.
10.2.1973 అసిస్టెంట్ హైదరాబాదు కోర్టు
ఫోను 87817
(IZRA)

నిప్పో
National
లీక-ప్రూఫ్ బ్యాటరీలు
చిరకాలపు మన్నికతో కూడిన
సాటిలేని శక్తిగలవి
NIPPO HYPER
నిప్పో హైపర్ మరియు సూపర్ బ్యాటరీలలో సల్ఫర్ మరియు కాల్షియం ఎక్కువగా ఉంటుంది. ఇవి బ్యాటరీయొక్క శక్తిని, మన్నికను అధికం చేస్తుంది అంతేకాకుండా బ్యాటరీ జీవితకాలపు శక్తిని పోలిన్టోవేదాన్ని తగ్గిస్తుంది
పెట్రోల్ బాంబులవల్ల రక్షణ
పేలుడు పెట్రోల్ బ్యాటరీలలో నిప్పో బ్యాటరీలు లోపల ఎక్కువ కాలం మన్నికతో ఉండి పేలుడు నివారణకు సహకరించి, ప్రమాదాలు తగ్గిస్తుంది.
(IZRA)

ఆకాశవాణి శనివారం, నవంబర్ 23

హైదరాబాద్-ఎ

ఉ॥ ప్రసారము 1

6.00 వందేమాతరం 6.02 మంగళధ్వని, కార్యక్రమ వివరణ 6.10 భక్తి రంజని 6.40 సూక్తిముక్తావళి 6.45 పొలం పనులు 6.55 జంతర్మంత్రేశ్వరం 7.15 సంగీత శిక్షణ 7.30 చిత్రసీమ 7.40 ప్రాంతీయవార్తలు 7.45 సంగీతసుధ 8.20 కర్ణాటక సంగీతం 9.00 సంస్కృతములో వార్తలు 9.05 వార్తలు 9.10 వాతావరణసూచన ప్రసార సమాప్తి

మ॥ ప్రసారము 2

12.00 ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు 12.25 విరామసంగీతం 12.40 కార్మికుల కార్యక్రమము 1.10 చిత్రసీమ 1.25 పాడి-పంట 1.30 శాస్త్రీయసంగీతం 1.59 వాతావరణ సూచన 2.10 లలిత సంగీతం 2.30 బాలానందం 3.02 ప్రసారసమాప్తి

సా॥ ప్రసారము 3

5.30 లలితసంగీతం 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 ఉర్దూలోవార్తలు 6.25 స్థానిక ప్రకటనలు 6.30 గ్రామసీమలు 6.55 మాటామంతి 7.15 జిల్లా వాకిళ్ళ 7.40 సేద్యసమాచారం 7.45 వార్తాభాష్యం 8.00 మీరుకోరిన పాటలు 8.30 మాట 8.45 వాద్యవృంద 9.15 నాటిక 9.30 అఖిలభారత సంగీతకార్యక్రమము 10.00 ప్రసారసమాప్తి

హైదరాబాద్-బి

ఉ॥ ప్రసారము 1

6.30 వందేమాతరం, మంగళధ్వని, కార్యక్రమవివరణ 6.40 ఈశ్వరఅల్లా తేరోనామ్ యువవాణి 7.05 లలితసంగీతం 7.30 ఫిల్మిగానే 7.40 కళాశాలవిద్యార్థులకు 8.10 చిత్రసీమ 8.20 ప్రాచ్యాత్య సంగీతం 9.00 పి. జె. కారేకర్ 9.30 ప్రసారసమాప్తి

మ॥ ప్రసారము 2

1.45 వాద్యసంగీత్ 2.00 ఫిల్మిగానే 2.20 ఫిల్మిగానే 2.30 కన్నడ కార్యక్రమము 3.02 ప్రసారసమాప్తి

సా॥ ప్రసారము 3

యువవాణి 5.30 కర్ణాటకసంగీతం 5.45 చిత్రసీమ 6.10 నాటిక 6.40 చిత్రసీమ 7.05 ఉర్దూకార్యక్రమము 7.40 నాకు నచ్చినగ్రంథం 7.50 వారం వారం 8.05 కుమార్ గంధర్వ 8.15 రేడియోవార్త ప్రసారం 8.25 సుగంధసంగీత 9.00 కుమార్ గంధర్వ 9.30 రైరింగ్ [ఉర్దూలో కార్యక్రమం] 10.30 ప్రసారసమాప్తి

నిజామాబాదు జిల్లా ఆర్యవైశ్య సంఘం

నిజామాబాద్, నవంబర్ 21

నిజామాబాదు జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు శ్రీ టొంపల్లి విశ్వనాథగుప్త, ప్రధాన కార్యదర్శియైన శ్రీముక్కా చంద్రశేఖర్‌గుప్త దిగువ పేర్కొనిన విధముగా జిల్లా స్థాయిలో కార్యవర్గ సభ్యులను నామినేట్ చేసారు.

శ్రీ నాగనాథ్ తమ్మెవార్, వార్ధలింగయ్య, తాటికొండ కూచయ్య, ఉపాధ్యక్షులు. ముప్పిడి చిరంజీవులు, చిదురగంగాధర్, ముక్కా గోపీకృష్ణ, ఉపకార్యదర్శులు. ఇందూర్ భూమయ్య,కోశాధికారి ముక్కా సీతారాం బెజగం వీరయ్య, కొత్త గోవిందు సంహాదార్లు.

శ్రీ పోల సోమశేఖర్, చేపూరి రాజలింగం, ముక్కా హనుమంతరావు, తమ్మి హనుమంతరావు, రాములు పైడివార్, గంగిరెడ్డి నాగభూషణం, భద్రయ్య, బెల్లి విఠల్, వార్ధి నాగరాజయ్య, చింతకుంట ధర్మరాజు, నేతి కిష్టయ్య, పైతరి పీతకల, దనపాల్ కిషన్, బల్లె గోపాల్, పైతరి సోమయ్య, శివమారి ఆగయ్య, యాద భైరయ్య సభ్యులు.

ఫిజీ గ్రామంలో రోడ్డుకు భారతహైకమిషనర్ పేరు

న్యూఢిల్లీ, నవంబర్ 21

ఫిజీద్వీపు లోని బిపార్టమెంట్‌లో ఉన్న ఒక గ్రామంలో ఒకరోడుకు భారత హైకమిషనర్ శ్రీ తారాసింగ్ పేరు పెట్టారు ఈ రోడుకు తారాసింగ్ రోడు అని పేరుపెట్టి ఈనెల 18వ తేదీన శ్రీ తారాసింగ్‌తో గ్రామస్థులు సందర్శించారు అనంతరం అక్కడి రోడుకు అయన పేరుపెట్టడం జరిగింది

గ్రామస్థులంతా కలిసి స్వయంగా నిర్మించుకొన్న రోడు ఇది

కోకు ధరల సూచి

న్యూఢిల్లీ, నవంబర్ 21

ఆక్టోబర్ 26వ తేదీతో అంతమైన వారంలో అఖిలభారత టోకుధరలసూచి 1969 స్థాయిలో 00 పాయింట్లు పెరిగి 249.8 పాయింట్లకు చేరుకొన్నది ఈ